Regd. No. H. 634

Andhra Janatha

4 పేజీలు: 7 నయాపైసలు

DEPT. OF ... GOVT. OF ANDHRA PRADESH ... NEWS PAPER RECORDS FILE COPY

200239

గొప్ప వేలం అమ్మకం

మాలకుంటలో రంగారెడ్డి బంగళాకు ఎదురుగా 5-9-840 నంబరు గల ... భవనం 19వ సెప్టెంబర్ 13వ తేదీ ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు వేలం వేయబడును. ముఖ్య వ్యాపార కేంద్రమైన ముషీరాబాద్ మార్కెట్ సమీపంలోనూ ... బంగళా చాలా విశాలంగా ఉంటుంది. వైద్యులు, కలప వ్యాపారస్థులు, లాయర్లు, పెట్రోలు డీలర్లకు ఒక సువర్ణావకాశం.

ది మెజస్టిక్

గవర్నమెంట్ & పబ్లిక్ లక్షనర్స్, నాంపల్లి, హైదరాబాద్.
(Khan & Sons)

# ఆంధ్రజనత

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

ప్రెసిడెంట్

వెజిటబుల్ హేరాయిల్, స్నో టాల్కంపౌడర్

RATHOD TRADING CO., MADRAS

సంపుటి 5 | హైదరాబాద్, బుధవారం 9-9-1959 | సంచిక 75

# ఉత్తర సరిహద్దు రక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## కాంగ్రెస్ విదేశ వ్యవహారాల కమిటీలో శ్రీ మీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8

"నేఫా" నుంచి లండన్ వరకు భారత ఉత్తర సరిహద్దు ప్రాంతాలన్నిటినీ సైనిక దళాలు కాపలా కాస్తున్నాయని రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ రక్షణ వ్యవహారాల సంఘానికి తెలియ జేసినట్టు తెలుస్తున్నది.

(ఈ ప్రాంతాలను ఇంతవరకు పోలీసులు కాపలా కాసేవారు) ఉత్తర సరిహద్దులను కాపాడటానికి అవకాశం ఉన్నంతవరకు తగిన చర్యలన్నీ గైకొనబడ్డాయని ఆయన అన్నారు.

సరిహద్దులలో క్లిష్ట పరిస్థితి ఏర్పడిన ఈ సమయంలో శ్రీ మీనన్ ఐక్య రాజ్య సమితి సమావేశాలకు వెళ్లబోవటాన్ని గూర్చి కొందరు సభ్యులు ప్రశ్నించారు.

దానికి సమాధానంగా శ్రీ మీనన్ ఐక్య రాజ్య సమితి సమావేశాల్లో పాల్గొంటున్నప్పటికీ రక్షణ మంత్రిత్వ శాఖతో ఎప్పటికప్పుడు సంబంధాలు పెట్టుకుంటానని, ఈలోగా కొత్త పరిణామాలు ఏవైనా సంభవిస్తే వెంటనే భారతదేశానికి తిరిగి వస్తానని అన్నట్టు తెలుస్తున్నది.

సైన్యాధిపతి జనరల్ తిమ్మయ్య రాజీనామా, ఆ తర్వాత దాన్ని ఉపసంహరించిన విషయంపై కూడా సమావేశంలో చర్చ జరిగినది.

సమావేశానికి చాలా మంది హాజరైనారు.

## త్రివేండ్రమ్‌లో ఎన్నికల కమిషన్ కార్యాలయం ఏర్పాటు

త్రివేండ్రమ్, సెప్టెంబర్ 8

రానున్న ఎన్నికలకు సంబంధించి తగిన ఏర్పాట్లు చేయబడుతున్నట్లు ప్రభుత్వానికి తెలియజేయటానికి త్రివేండ్రమ్‌లో ఎన్నికల కమిషన్ కార్యాలయం నెలకొల్పబడినది.

డిప్యూటీ ఎన్నికల కమిషనర్ శ్రీ వి. ఎస్. సుబ్రహ్మణ్యం దీన్ని నిర్వహిస్తారు.

చీఫ్ ఎన్నికల కమిషనర్ శ్రీ వి. కె. సుందరం రేపు ఇక్కడికి వస్తున్నారు. ఎన్నికల జాబితాలను సవరించటానికి సంబంధించిన విషయాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో రేపు ఆయన చర్చలు జరుపుతారు. సెప్టెంబర్ 10వ తేదీన జిల్లా కలెక్టర్లను కూడా ఆయన కలుసుకొంటారు. పర్యటన మొత్తం 4 రోజులు.

## కెథళ గవర్నర్‌కు సలహాదారు

త్రివేండ్రమ్, సెప్టెంబర్ 8

కేరళ గవర్నర్‌కు సలహాదారుగా మైసూరు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎ. ఆర్. రావుగారిని నియమించటం జరుగవచ్చునని అధికార వర్గాల ద్వారా నేడు ఇక్కడ తెలియ వచ్చినది. దానికి సంబంధించిన అధికార ప్రకటన ఒకటి రెండు రోజుల్లో వెలువడవచ్చును.

## ఇళ్లు కూలిన వారికి కార్పొరేషన్ సహాయం

హైదరాబాద్, సెప్టెంబర్ 8

నగరంలో గత వరదల వల్ల ఇళ్లు కూలిపోయి ప్రాణ నష్టానికి గురియైన ఆరు కుటుంబాల వారికి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఒక్కొక్కరికి 100 రూపాయల చొప్పున మంజూరు చేసినది. ఇళ్లు కూలిపోయి నష్టపడిన మరో ఆరు కుటుంబాల వారికి కూడా ఒక్కొక్కరికి 50 రూపాయలు మంజూరు చేయబడ్డాయి. వర్షాల మూలంగా గత 15 రోజుల వ్యవధిలో 200 ఇళ్లు కూలిపోయాయి. తొమ్మిది మంది చనిపోయారు.

## హుసేన్ సాగర్ కాలువలో పడి స్త్రీ దుర్మరణం

హైదరాబాద్, సెప్టెంబర్ 8

నగరంలోని హుసేన్ సాగర్ చెరువు ఉత్తరపు తూము వద్ద బట్టలు ఉతుకుతున్న ఒక 45 సంవత్సరాల స్త్రీ కాలువారి కాలువలో పడి కొట్టుకొని పోయినది.

ఈ సంఘటన ఈ రోజు సాయంకాలం జరిగినది. ఆమె మృతదేహం సుమారు మైలున్నర దూరంలో దొరికినది.

కట్టివలి భారీ వర్షాల కారణంగా హుసేన్ సాగర్ పొర్లి పారుతున్న విషయం పాఠకులకు విదితమే.

---

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7

నేఫా ప్రాంతంలో పరిణామాలపై నేడు ప్రధాని నెహ్రూ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సభ్యులతో ఇష్టాగోష్ఠి చర్చలు జరిపారు.

## సోషలిస్టు పార్టీ 'హక్కుల పత్రం'

### నవంబర్ 25 వ తేదీన ప్రధాని నెహ్రూకు సమర్పిస్తారట

రాయపూర్, సెప్టెంబర్ 8

నవంబర్ 25 వ తేదీన సోషలిస్టు పార్టీవారు ప్రధాని నెహ్రూకు "పౌరుల హక్కుల పత్రాన్ని" ఒక దానిని సమర్పించబోతున్నారని పార్టీ కార్యదర్శి శ్రీ ఆర్. ఎం. మసానీ నేడు ఇక్కడ విలేకరులతో అన్నారు.

హక్కుల పత్రాన్ని సమర్పించటానికి దేశం నలుమూలలనుంచీ పార్టీ వలంటీర్లు ఆరోజున ఢిల్లీ వస్తారట.

ప్రత్యేకం ఆశయ విధానం పూర్తిగా సూచించబడిన ఈ పత్రంలో కొంతభాగం ముందని సోషలిస్టు పార్టీ కార్యదర్శి అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న ఆహారోద్యమాన్ని ప్రస్తావించి సోషలిస్టు పార్టీ సమర్థించేదనీ, ప్రస్తుత అధికార పక్షమైన కాంగ్రెస్ కమ్యూనిస్టులు కలిసి బస్తీ ... ధర 54 నయాపైసలకు పెరగాయో నప్పుడు (గత పదిహేనేళ్లలో ధరలు అంత విపరీతంగా అక్కడ పెరగలేదు.) ... ఆయన అన్నారు.

పత్రికల పత్రికలో చేయబడిన సూచనలను ప్రభుత్వం అంగీకరించేదీ, లేనిదీ తన పార్టీ ఆరు నెలల వరకు వేచి చూస్తుందనీ, ప్రభుత్వం ఎటువంటి సమాధానం లేని పక్షంలో దేశ వ్యాప్తంగా వచ్చే ఏడాది మధ్య భాగంలో శాసనోల్లంఘనోద్యమం ప్రారంభిస్తామనీ ఆయన అన్నారు.

నవంబర్ 25 వ తేదీన సోషలిస్టు పార్టీ "జనధాని దినం" జరుపుతుందనీ కూడా ఆయన అన్నారు.

---

బొంబాయి, సెప్టెంబర్ 8

'లండన్' అనే బ్రిటిష్ నౌకలోని భారత సిబ్బందినిసోదాచేసి కస్టమ్స్ అధికారులు నేడు ఇక్కడ 13,400 రూపాయల భారత కరెన్సీ నోట్లను వశపరుచుకున్నారు.

## దేవాలయాలలో దొంగతనాలు

బొంబాయి, సెప్టెంబర్ 8

గత ఐదేళ్లలో బొంబాయి రాష్ట్రంలో వివిధ దేవాలయాలలో 1196 దొంగతనాలు జరిగినవి. వీటిలో ఆభరణాలు, ఇతర వస్తువులేకాక, విగ్రహాలు సైతం దొంగిలించబడినవి. దొంగిలించబడిన ఆస్తి మొత్తం విలువ 2,53,490 రూపాయలు. ఈ సమాచారం రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్య మంత్రి శ్రీ చవాన్ నేడు వెల్లడించారు.

## శ్వేత పత్రంపై పార్లమెంట్ చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8

భారత, చైనా ప్రధానుల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలకు సంబంధించి ప్రభుత్వం ప్రచురించిన శ్వేత పత్రంపై రాజ్యసభ గురువారం మధ్యాహ్నం చర్చలు జరుపుతుంది. లోక్ సభలో చర్చ శనివారం నాడు జరుగుతుంది.

శ్వేత పత్రంపై చర్చ జరగాలని రాజ్యసభలో డెమోక్రటిక్ పక్ష నాయకుడు శ్రీ వి. కె. ధగే కోరారు. ఆయనను స్వతంత్ర సభ్యుడు శ్రీ హెచ్. ఎన్. కుంజ్రూ, పి. ఎస్. పి. సభ్యుడు ఆర్. పి. సిన్హా, కమ్యూనిస్టు సభ్యుడు డాక్టర్ రాజ్‌బహదూర్ గౌడ్ బలపరిచారు.

---

## అధికార భాషా కమిటీ సిఫార్సులు

### రాజ్యసభ సభ్యుల సమర్థన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8

అధికార భాషాకమిటీ సిఫార్సులపై రాజ్యసభలో నేడు ఆరు గంటల చర్చ జరిగినప్పుడు పలువురు సభ్యులు సిఫార్సులను గట్టిగా బలపరిచారు.

## 'సంతకం చేసినా నివేదికను ఖండించటం సమంజసమేనట'

### శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ప్రకటన

("ఆంధ్ర జనత" విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 8

నాన్ గెజిటెడ్ ఉద్యోగుల జీత భత్యాలకు సంబంధించిన నివేదికపై తాను కూడా సంతకం చేసినప్పటికీ, వేతనాల సంఘం సిఫార్సుల పట్ల ప్రభుత్వోద్యోగుల అసంతృప్తి కారణంగా తాను వాటిని ఖండించటం సమంజసమేనని అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య నేడు ఇక్కడ సమర్థించుకొన్నారు.

వేతనాల సంఘం నివేదికపై సంతకంచేయటం తానుగాని, తన పార్టీగాని ఎన్.జి.ఓ.ల కోర్కెలను సమర్థించటానికి ఆటంకం కాలేదని ఆయన అన్నారు.

నేడు విలేఖరుల గోష్ఠిలో శ్రీ సుందరయ్య పై విధంగా అన్నారు.

ప్రశ్న: వేతనాల సంఘం సిఫార్సులు నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు సంతృప్తి కలిగించలేదని మీరు అనుకొంటే నివేదికపై ఏందుకు సంతకంచేశారు?

జవాబు: తక్కువ జీతాలు పొందుతున్న ఉద్యోగులకు మేలుచేద్దామనే సంకల్పంతో కమిటీ సభ్యత్వానికి అంగీకరించానని, అయితే సిఫార్సులు తనకు తృప్తి కలిగించాయనుకోరాదనీ ఆయన వివరించారు.

ప్రశ్న: ఎన్. జి. ఓ.లకు మీరుఅన్యాయం చేశారని చాలా మందిఅనుకొంటున్నారు. సిఫార్సులు మీకు తృప్తి కలిగించకపోతే నివేదికలో భిన్నాభిప్రాయాన్ని ప్రకటించి ఉండవలసింది. తర్వాత ఎప్పుడో మీరు సిఫార్సులను ఖండించారంటే, దానికి మిమ్మల్ని ఎన్.జి.ఓ.లు విమర్శించటమే కారణం.

శ్రీ సుందరయ్య: ఎన్.జి.ఓ.లుఅలా భావిస్తారనుకోను. నేను చేయగలిగిందేదో చేసానని వారికి తెలుసు. నేను అన్యాయం చేసానని ఇంకా వారు భావిస్తుంటే నేను చెయ్యగలిగిందేమీ లేదు.

ఎన్.జి.ఓ.ల ఆందోళనసమంజసమనీ, కమ్యూనిస్టు పార్టీ ఉద్యోగుల కోర్కెలను సమర్థించగలదనీ ఆయనఅన్నారు.

తాను నివేదికపై సంతకం చేయటాన్ని ప్రభుత్వం బాగా ఉపయోగించుకొన్నదని ఆయన అన్నారు.

నివేదిక మొదటిభాగంపై సంతకాలు చేయటం ... భాగంలో సైనా ఉంటే ... సవరించుకోవాలని సభ్యులు అంగీకరించినట్లు ఆయన చెప్పినారు. తర్వాత నివేదికను మంత్రివర్గం ఉపసంఘం పరిశీలనార్థం పంపారనీ, ఉపసంఘం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసినదనీ శ్రీ సుందరయ్య అన్నారు.

జీవనవ్యయం పెరిగినదృష్ట్యా పెంచిన జీతాలు ఎంతమాత్రం తృప్తికరం కావని ఆయన అన్నారు.

కొత్త స్కేళ్ళు అమలు జరపటానికి అనువుగా ఉండేటట్లు చూడటంకూడా తమలక్ష్యమనీ, అందువల్లనే ఎన్. జి. ఓ.లకు తృప్తికరం కాదని తెలిసి కూడా వాటికి అంగీకరించానని ఆయన అన్నారు.

ప్రభుత్వోద్యోగుల అసంతృప్తి దృష్ట్యా నివేదిక పునః పరిశీలనకు ప్రభుత్వం అంగీకరించని పక్షంలో, తాను కూడా నివేదికపై సంతకం పెట్టినప్పటికీ, ఎన్. జి. ఓ. ల ఆందోళనను సమర్థించే అధికారం తనకు ఉంటుందని ఆయన అన్నారు.

శ్రీ సుందరయ్య గత జనవరి నెలలో వైద్యకోర్సుకు మాస్కో వెళ్ళే ముందు కమిటీ సభ్యత్వానికి రాజీనామా చేసారు.

అయితే తన రాజీనామాను అంగీకరించిన విషయాన్ని ప్రభుత్వం తనకు తెలియ జేయలేదని ఆయన అన్నారు.

ప్రభుత్వ చర్య అసమంజసమని తాను కమిటీ అధ్యక్షునికి వ్రాసినట్టు శ్రీ సుందరయ్య తెలియ జేసారు.

---

## సదీ జలాల పంపిణీ చర్చలు తిరిగి ప్రారంభం

లండన్, సెప్టెంబర్ 8

సింధునదీ జలాల పంపిణీ సమస్యపై ప్రపంచబ్యాంకు, భారత, పాకిస్తాన్ ప్రతినిధులమధ్య చర్చలు నేడిక్కడ తిరిగి ప్రారంభమైనవి.

## యు. పి. ఎస్. సి. సిఫార్సులు

### ప్రభుత్వ తీర్మానానికి లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8

వివియన్ బోస్ విచారణ సంఘం నివేదిక, దానిపై యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సలహాలకు సంబంధించిన ప్రభుత్వ తీర్మానాన్ని లోక్‌సభ నేడు ఆమోదించినది.

ఇద్దరు సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనలేదు. తీర్మానానికి అనుకూలంగా 121 ఓట్లు, ప్రతికూలంగా 47 ఓట్లు వచ్చాయి.

ఆర్థిక శాఖ మాజీ కార్యదర్శి శ్రీ పౌచ్. ఎమ్. పటేల్‌పై ఆరోపణలను ఉపసంహరించటానికి, జీవిత బీమా కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు శ్రీ జి. ఆర్. కామత్‌ను తీవ్రంగా మందలించటానికి ప్రభుత్వం ఆ తీర్మానంలో నిర్ణయించినది.

చర్చకు సమాధానంలో హోం మంత్రి పండిట్ పంత్ జరిగిన విషయాల దృష్ట్యాను, దేశ ప్రయోజనాల దృష్ట్యాను ప్రభుత్వం ఈ తీర్మానాన్ని ఆమోదించిందని అన్నారు. పటేల్‌పై ఆరోపణలను ఉపసంహరించటానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా సరియైనదని ఆయన అన్నారు.

"ఒక వ్యక్తిపట్ల, అతడు ఇంతకంటె తీవ్రమైన శిక్షకు పాత్రుడేఅయినప్పటికీ, ప్రతీకారం ... లేనప్పుడు ... వ్యవహరించటం విజ్ఞతతో కూడిన చర్య అని నేను భావిస్తున్నాను. ఒక సభ్యుడు సూచించినట్టు అతన్ని నిర్బంధంగా రిటైర్ చేయించి నప్పటికీ, తనంతట తానే అతడు అటువంటి వాంఛను వెల్లడించి ఉన్నాడు కనుక మొత్తం మీద ఫలితం ఒకటే" అని అన్నారు శ్రీ పంత్.

మాజీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి విషయాన్ని ప్రస్తావించి ప్రస్తుత తీర్మానం ఇద్దరు ఉద్యోగులపై ఆరోపణలకు సంబంధించినది కనుక దానిపై చర్చలో ఆయనపేరు రాకుండా ఉంటే బాగుండిపోయేదని శ్రీ పంత్ అన్నారు.

మాజీ ఆర్థిక మంత్రిని ప్రత్యక్షంగా గాని, పరోక్షంగాగాని నిందించటానికి అవకాశం లేదని లోగడ తాను అన్నానని, ఇప్పటికీకూడా తన అభిప్రాయం అదేనని ఆయన అన్నారు.

ఇక కామత్ విషయంలోనయితే ఎవరు ఏవిధంగా అన్నప్పటికీ కేవలం సాంకేతికంగానే గాక చట్టం దృష్టిలోకూడా అతడు నిర్దోషి కిందకు వస్తాడు. కార్పొరేషన్ ప్రధాన అధికారి కనుక అతడు చాలా జాగ్రత్తగావ్యవహరించాలనీ, కామత్ స్వయంగా ఒక ప్రకటనలో జరిగిన దానికి తన బాధ్యతను అంగీకరించాడనీ శ్రీ పంత్ అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ అతన్ని అభినందన చేయాలని మాత్రమే సూచించినది. ప్రభుత్వం దాన్ని అంగీకరించిందని శ్రీ పంత్ అన్నారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై సభ్యులు గావించిన విమర్శను ప్రస్తావించి కమిషన్ సమర్పించిన రిపోర్టు స్వతంత్రంగా ఉన్నదనీ, తమ నిర్ణయాలకు కారణాలను స్పష్టంగా వారు అందులో పేర్కొన్నారనీ శ్రీ పంత్ అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ సలహాలను ఆమోదించటం చాలా ... వస్తున్న సాంప్రదాయం అని కూడా ఆయన అన్నారు.

---

## అసెంబ్లీ సమావేశం ఏర్పరచాలి

### బెంగాల్ ప్రతిపక్ష నాయకుని విజ్ఞప్తి

కలకత్తా, సెప్టెంబర్ 8

బెంగాల్ పరిస్థితిని పరిశీలించటానికి గాను శాసన సభకు అత్యవసర సమావేశాలు ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబసు ప్రభుత్వాన్ని నేడు కోరారు.

## భద్రతా మండలి ఉపసంఘం ఏర్పాటు

### లావోస్ పరిస్థితిని పరిశీలించడానికి

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 8

లావోస్ పరిస్థితిని పరిశీలించటానికి గాను భద్రతా మండలి నిన్న రాత్రి తీవ్రమైన తర్జనభర్జనల అనంతరం నలుగురు సభ్యులతో కూడిన ఒక ఉపసంఘాన్ని నియమించినది.

జపాన్, ఇటలీ, ట్యునీషియా, అర్జెంటైనా దేశాల ప్రతినిధులు నలుగురు అందులో సభ్యులు.

తీర్మానంపై ఓటింగును ముందు అమెరికా ప్రతినిధి పెట్రీ కాబట్ లాడ్జ్ లావోస్ పరిస్థితి చాలా తీవ్రంగా ఉన్నదనీ, వెంటనే తగినచర్యలు తీసుకోవటం అత్యవసరం అనీ అన్నారు.

ఉపసంఘం త్వరలోనే తన పని ప్రారంభిస్తుందని ఆశిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

ఉప సంఘాన్ని నియమించాలన్న తీర్మానాన్ని బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా దేశాలు సంయుక్తంగా ప్రతిపాదించాయి.

సోవియట్ ప్రతినిధి అర్కెడి సొబొలోవ్ తీర్మానం నిబంధనావళికి తగినట్టుగా లేదనీ, "వీటో" చేయటానికి అవకాశం ఇచ్చేటట్టుగా ఉన్నదనీ విమర్శించారు.

మండలి అధ్యక్షుడు ఇగిడియో ఒర్టోనా (ఇటలీ) సోవియట్ ప్రతినిధి వాదాన్ని ఖండించారు. తీర్మానం నిబంధనావళికి తగినట్టుగానే ఉన్నదనీ, వీటో చేసే అవకాశం లేదనీ రూలింగ్ ఇచ్చారు.

ఓటింగ్‌లో ఒక్కసోవియట్ యూనియన్ మాత్రమే తీర్మానాన్ని వ్యతిరేకించినది. అయితే భద్రతా మండలి దాన్ని "వీటో"గా భావించటానికి వీల్లేదని నిర్ణయించినది.

దానిపై సోవియట్ యూనియన్ ప్రతినిధి సొబొలోవ్ ఆ తీర్మానం చెల్లనేరదనీ, దీని మూలంగా సమితి నిబంధనావళినే తలక్రిందులు చేయటం జరిగిందనీ వాదించారు.

తీర్మానంపై వీటోచేసే అవకాశంలేదని అధ్యక్షుడు ఇచ్చిన రూలింగ్ 1945 లో జపాన్, ఇటలీ, ట్యునీషియా, అర్జెంటైనా దేశాల ప్రతినిధులు నలుగురు అందులో సభ్యులు.

తీర్మానంపై ఓటింగును ముందు అమెరికా ప్రతినిధి పెట్రీ కాబట్ లాడ్జ్ లావోస్ పరిస్థితి చాలా తీవ్రంగా ఉన్నదనీ, వెంటనే తగినచర్యలు తీసుకోవటం అత్యవసరం అనీ అన్నారు.

ఉపసంఘం త్వరలోనే తన పని ప్రారంభిస్తుందని ఆశిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

ఉప సంఘాన్ని నియమించాలన్న తీర్మానాన్ని బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా దేశాలు సంయుక్తంగా ప్రతిపాదించాయి.

సోవియట్ ప్రతినిధి అర్కెడి సొబొలోవ్ తీర్మానం నిబంధనావళికి తగినట్టుగా లేదనీ, "వీటో" చేయటానికి అవకాశం ఇచ్చేటట్టుగా ఉన్నదనీ విమర్శించారు.

మండలి అధ్యక్షుడు ఇగిడియో ఒర్టోనా (ఇటలీ) సోవియట్ ప్రతినిధి వాదాన్ని ఖండించారు. తీర్మానం నిబంధనావళికి తగినట్టుగానే ఉన్నదనీ, వీటో చేసే అవకాశం లేదనీ రూలింగ్ ఇచ్చారు.

ఓటింగ్‌లో ఒక్కసోవియట్ యూనియన్ మాత్రమే తీర్మానాన్ని వ్యతిరేకించినది. అయితే భద్రతా మండలి దాన్ని "వీటో"గా భావించటానికి వీల్లేదని నిర్ణయించినది.

దానిపై సోవియట్ యూనియన్ ప్రతినిధి సొబొలోవ్ ఆ తీర్మానం చెల్లనేరదనీ, దీని మూలంగా సమితి నిబంధనావళినే తలక్రిందులు చేయటం జరిగిందనీ వాదించారు.

తీర్మానంపై వీటోచేసే అవకాశంలేదని అధ్యక్షుడు ఇచ్చిన రూలింగ్ 1945 లో

## లావోస్‌లోకి 4 వేల మంది కమ్యూనిస్టు సైనికుల ప్రవేశం

వియంటియాన్, సెప్టెంబర్ 8

చైనా, కమ్యూనిస్టు వియత్, కంబోడియా ఆయుధాలుకల్గిన 4 వేల మంది కమ్యూనిస్టు సైనికులు లావోస్‌లోకి చొచ్చుకొని వచ్చారని లావోస్ విదేశాంగ మంత్రి శ్రీ కంపన్‌పాన్వే నేడు అన్నారు.

న్యూయార్కులోని ఐక్యరాజ్య సమితి కేంద్ర స్థానానికి పిలుపునిస్తున్న శ్రీ కంపన్ కమ్యూనిస్టులు దురాక్రమణ జరిపినట్టు కావలసినంత సాక్ష్యం తమ దగ్గర ఉన్నదని అన్నారు.

లావోస్ భూభాగంపైకి ఉత్తర వియత్నాంవారు చిన్న ఫిరంగులతో కాల్పులు జరిపారని, 4 వేల మంది కమ్యూనిస్టు సైనికులు దేశంలోకి 36 మైళ్ళ వరకు చొచ్చుకొని వచ్చారని ఆయన అన్నారు.

సంఖ్యలో వారు మమ్మల్ని చాలా

(మిగతా 4వ పేజీలో)

## వికేంద్రీకృత వ్యవస్థలో స్వచ్ఛంద సంస్థల స్థానం

### శిక్షకుల శిబిరంలో శ్రీ ఎస్. కె. డే వివరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 8

వికేంద్రీకృత ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వచ్ఛంద సంస్థలన్నిటినీ రద్దు చేయటం జరగదని కేంద్ర సమాజాభివృద్ధి మంత్రి శ్రీ ఎస్. కె. డే నేడు అన్నారు. ప్రస్తుత సంస్థలకు బదులు కొత్త సంస్థలను ప్రవేశ పెట్టడం లేదా వాటినే ప్రజల స్థాయిలో పనిచేసే నూతన సంస్థలుగా మార్చటం జరుగుతుందని ఆయన అన్నారు.

హిమాయత్ నగర్‌లో జిల్లా అభివృద్ధి కమిటీ సభ్యుల అనధికార శిక్షకుల ద్వితీయ శిబిరంలో ప్రసంగిస్తూ శ్రీ డే పై విధంగా అన్నారు.

14 రోజుల శిక్షణ కోర్సు ముగింపు సందర్భంలో గత సోమ, మంగళ వారాలలోనూ జరిగిన సమావేశాలలో ప్రసంగాలు చేయటమేగాక శ్రీ డే సమాజాభివృద్ధి కార్యక్రమంపై ప్రశ్నలకు సమాధానాలు కూడా ఇచ్చారు.

గ్రామీణ ప్రజల జీవితంలో సాధారణం పోయినకొద్దీ వారి అవసరాలు పెరిగి ప్రతి జిల్లాలోను ప్రత్యేక పరిశ్రమ చేయవలసిన అవసరం పెరిగిపోతుంది. ఇలా పరంగానికి అ రంగంలో ప్రత్యేక పరిశ్రమలు జరగవలసిన సమయంలో ప్రజలు, రాజకీయ వాదులు కోర్కెలు ననుసరించి కాకమ అవసరాలను బట్టి పేర్కోరు సంస్థలు స్థాపించబడుతున్నారు అని శ్రీ డే అన్నారు.

ఆవిధంగా మనకు 25 సంవత్సరాలలో, కళలలో, చేతిపనులలో ప్రత్యేక పరిశ్రమ చేసే అనేక సంఘాలు అవతరించటం చూడ వచ్చునని ఆయన అన్నారు. చట్టరీత్యా ఏర్పడిన ప్రాతినిధ్య సంస్థలవలెగాక ఇవి సహాయక సంస్థలుగా ఉంటాయని ఆయన అన్నారు.

ప్రస్తుత పునశ్చరణ కోర్సును గురించి ప్రస్తావిస్తూ 14 రోజుల సమయంలో శిక్షణ కాని, పునశ్చరణ కాని పూర్తి చేయటం సాధ్యం కాదని ఆయన అన్నారు. కాని శిక్షితులకు సమాజాభివృద్ధి కార్యక్రమం యొక్క ప్రాథమిక లక్ష్యాలు అర్థమయేటట్టు చేయగల్గినట్లయితే తక్కిన విషయాలు వాటంతట అవే వస్తాయని ఆయన అన్నారు.

నూతన సమాజాభివృద్ధి కార్యక్రమ ప్రధాన లక్ష్యాలను శ్రీ డే ఈ విధంగా

(మిగతా 4వ పేజీలో)

## హౌరా సైనిక దళాల ఉపసంహరణ

కలకత్తా, సెప్టెంబర్ 8

హౌరా, నగర సరిహద్దుల నుంచి నేడు సైనిక దళాలను ఉపసంహరించారు.

శాంతి భద్రతలను కాపాడటానికి గాను గత సెప్టెంబర్ నెల 3వ తేదీన అధికారులకు సహాయంగా సైనికులను పిలిపించటం జరిగింది. గత మూడవ తేదీన హేమ నివారణ సంఘం నిర్వహించిన హర్తాళ్ సందర్భంలో 11 మంది మరణించిన విషయం పాఠకులకు విదితమే. సాయంత్రానికి సైనికులను పిలిపించటం జరిగింది. గత ఐదు రోజులలో మొత్తం 800 మందిని పోలీసులు నిర్బంధించారు.

---

## దలైలామా జపాన్ పర్యటన సంభవం

### టోక్యో పత్రికలలో వార్త

టోక్యో, సెప్టెంబర్ 8

ఈ సంవత్సరాంతంలో దలైలామా జపాన్ రావటం సంభవమని న్యూఢిల్లీనుంచి వచ్చిన వార్తను నేడు జాపనీస్ పత్రికలు ప్రచురించినవి.

---

## ఆర్.టి.సి. ఉద్యోగుల సమ్మె వాయిదా

హైదరాబాద్, సెప్టెంబర్ 8

రోడ్డు రవాణా కార్పొరేషన్ ఉద్యోగుల సంఘ కార్యవర్గం నేడిక్కడ సమావేశమై సెప్టెంబర్ 10 వ తేదీన జరపదలచిన నిరసన సమ్మెను వాయిదా వేసినది. రాజీ ప్రయత్నాలు జరుగుతున్నందున ఈ నిర్ణయం గైకొనబడినది.

---

## కమ్యూనిస్టు ప్రభుత్వ చర్యలపై విచారణకు కమిటీ నియామకం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8

అంతర్జాతీయ న్యాయవేత్తల సంఘానికి అనుబంధంగా పనిచేసే భారతీయ న్యాయవేత్తలసంఘం కేరళ సంఘటనలపై విచారణ జరపటానికిగాను సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ ఎస్. పౌజ్. భగవతి అధ్యక్షతలో ఒక విచారణ కమిటీని నియమించినది.

ఈ కమిటీలో బొంబాయి మాజీ అడ్వొకేట్ జనరల్ శ్రీ ఎం. సి. అమీన్, సుప్రీంకోర్టు సీనియర్ అడ్వొకేట్ శ్రీ ఎం. కె. నంబియార్ సభ్యులు.

ఎర్నాకులంకు చెందిన శ్రీ రామచి నాయ్ కమిటీ కార్యదర్శిగా పని చేస్తారు.

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం రాజ్యాంగంలో పేర్కొన్నటువంటి చట్టబద్ధమైన పరిపాలనను సాగించినదా లేని పక్షంలో ఏ విషయంలో చట్టాలను అతిక్రమించినది. బయటకి రాజ్యాంగాన్ని పాటిస్తూండన్నట్లు కనిపిస్తూ చట్టబద్ధమైన పరిపాలనను భంగ పరచటం జరిగిందనీ, ఇత్యాదిని విషయాలపై కమిటీ విచారణ జరుపుతుంది.

---

## జంట నగరాలలో బడి పిల్లలకు ప్రత్యేక బస్సులు

హైదరాబాద్, సెప్టెంబర్ 8

జంట నగరాలలో బడిపిల్లల కోసం ప్రత్యేక బస్సులు నడపించాలని రోడ్డు రవాణా కార్పొరేషన్ యోచిస్తున్నట్లు చీఫ్ ట్రాఫిక్ ఆఫీసర్ గురుప్రసాద్ నేడు విలేఖరులకు చెప్పారు.

విద్యార్థుల ఇళ్ళకు దీటైనంత దగ్గర స్థలంలో వారిని ఎక్కించుకొని స్కూళ్ళ వద్ద వదలటానికి, తిరిగిఅలాగే స్కూళ్లనుంచి ఇళ్లకు దీటైనంతదగ్గరలో వదిలేయటానికి వీలుగా ఈ బస్సుల రూట్లు ఏర్పరచబడతాయి.

ఈ పథకాన్ని మూడు నెలల కాలంలో ప్రవేశ పెట్టాలనుకొంటున్నామని అని ఆయన అన్నారు.

వికారి నామ సంవత్సరం

బుధవారం, సెప్టెంబర్ 9, 1959
భాద్రపద శుద్ధ సప్తమి
సప్తమి సా॥ 6-38
అనూ. రా॥ 7-10
వర్జ్యం రా॥ 12-28 మొ 1-52 కు

# ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబరు: 4950

బుధవారం, సెప్టెంబర్ 9, 1959


## హర్షదాయకం

ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వ పరంగా నిర్వహించాలన్న (స్టేట్ ట్రేడింగ్) విధానాన్ని కొనసాగించాలని జాతీయ అభివృద్ధి మండలి నిర్ణయించటం ముదావహం.

ఆహార మంత్రిగా లోక్ సభలో చేసిన తుది ప్రసంగంలో శ్రీ ఎ. పి. జైన్ స్టేట్ ట్రేడింగ్ విషయమై వెల్లడించిన అభిప్రాయాలను ఆధారం చేసుకొని వాణిజ్య వర్గాలవారు కొందరు స్టేట్ ట్రేడింగ్‌కు వ్యతిరేకంగా పెద్ద ప్రచారం సాగించారు. కొత్త ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ తొలి ప్రసంగం కూడా ఇందుకు కొంత దోహదం చేసింది. అయితే గమనార్హమైన విషయం ఏమిటంటే శ్రీ జైన్ స్టేట్ ట్రేడింగ్ విధానం అనర్ధదాయకమైనదని అనలేదు. దానిని విజయవంతం చేయటానికి తీసుకోవలసిన చర్యలను, ముఖ్యంగా కంట్రోళ్ళను అమలు పరచలేదని, అందుచేతనే స్టేట్ ట్రేడింగ్ విధానం విఫలమైనదని మాత్రమే శ్రీ జైన్ అన్నారు. జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో పెక్కు మంది ప్రస్తుత స్టేట్ ట్రేడింగ్ విధానంలో గల లోపాలను వివరించారు. ధరలను అదుపులో పెట్టడానికి, కొనుగోలు దారులకు, వ్యవసాయదారులకు న్యాయం జరిగేటట్టు చూడటానికి ఈ విధానం ఉద్దేశించబడింది కనుక అందులోని లోపాలను సరిదిద్ది మరింత పటిష్టవంతంగా దానిని అమలు పరచాలి కాని లోపాలున్నాయనిచెప్పి మొత్తంవిధానాన్నే ఎత్తివేయాలనటం అనుచితం కాగలదు. జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో ఎవరూ ఇట్టి వైఖరిని అవలంబించలేదు. ప్రస్తుత పరిస్థితులలో ఈ విధానాన్ని అనుసరించటం అనివార్యమని అంతా అంగీకరించక తప్పదు.

అయితే స్టేట్ ట్రేడింగ్‌తో పాటు ప్రభుత్వం మరికొన్ని చర్యలను కూడా తీసుకొనక తప్పదు. ఆహార సమస్యకు ఉత్పత్తిని పెంచటమే శాశ్వత పరిష్కార మార్గం అనటం వల్ల ఆహారానికి సంబంధించిన తక్షణ సమస్యలు పరిష్కారం కావు. ఆహారంలో స్వయం సమృద్ధిని సాధించినట్లయితే, అసలు ఆహార సమస్య అంతగా ఉండనేఉండదు. దేశం ఇంకా ఆ భాగ్యానికి నోచుకోలేదు కనుకనే, ఆ లక్ష్యాన్ని సాధించే వరకు తీసుకోవలసిన చర్యలను గురించి తీవ్రంగా ఆలోచించవలసి వచ్చింది. ప్రజల తక్షణావసరాలకు సంబంధించి ప్రభుత్వాలు నిర్వహించవలసిన కర్తవ్యాలు ముఖ్యంగా రెండు: (1) ప్రజలకు తగినంత ఆహారం లభించేటట్లు చూడటం; (2) ఆహార ధాన్యాల ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చూడటం. ధరలకు సంబంధించినంత వరకు, స్టేట్ ట్రేడింగ్ విధానం చాలా ప్రయోజనకరంగా ఉండగలదు. అయితే, ఈ విధానంతోపాటు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొనగలిగేటట్టు రైతుకు తగు విధంగా ప్రభుత్వం సహాయపడ వలసి ఉంటుంది. అధిక ధరలు లభించేటట్టు చూడటం ద్వారాగాక, రైతును ఈ విధంగా ప్రోత్సహించటం సబబైన పద్ధతి. ఇందుకు సేవా సహకార సంఘాలు ఉత్తమ సాధనాలు. ఇందుకే కాదు, ఆహార ధాన్యాల పంపిణీ కూడా సహకార సంఘాలను వినియోగించుకొనటమే ఉత్తమం.

## "చైనా మరో ప్రపంచ యుద్ధానికి సిద్ధపడదు"

### ప్రధాని నెహ్రూ అభిప్రాయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7

భారత దేశంతో పెద్ద తగాదా తెచ్చుకొని చైనా మరో ప్రపంచ యుద్ధాన్ని తెచ్చిపెట్టుకోలేదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు పార్లమెంట్‌లోని కాంగ్రెస్ సభ్యుల సలహా సంఘం సమావేశంలో అన్నట్టు తెలుస్తున్నది.

చైనా దురాక్రమణ సంఘటనలను గూర్చి 50 నిమిషాలపాటు వివరించిన అనంతరం శ్రీ నెహ్రూ పై విధంగా అభిప్రాయాన్ని వెలిబుచ్చినట్టు తెలుస్తున్నది.

మధ్యవర్తిత్వం, లేదా రాజీపరిష్కార మార్గానికి ఆయన మరోసారి సుసిద్ధత ప్రకటించారు. సుహృద్భావ వాతావరణం ఉన్నప్పుడు మాత్రమే అట్టి రాజీమార్గాలకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

టిబెట్ తిరుగుబాటులో ఇండియా జోక్యం కలదన్న దురభిప్రాయంతో చైనా ఈ అభూయిత్యాలకు పూనుకొంటున్నదని ఆయన అన్నారు.

భారత భూభాగం నుండి చైనీస్ దురాక్రమణ దారులను తరిమివేయటానికి కొందరు సభ్యులు సమావేశంలో గట్టి చర్యలు తీసుకోవాలని సూచించినట్టు తెలుస్తున్నది.

## పంజాబ్ గ్రామంలో చైనీస్ సైనికులు ప్రవేశించలేదు

### ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7

పంజాబ్‌లోని స్పితి అనే భారతీయ గ్రామంలో చైనీస్ సైనికులు ప్రవేశించారనే వార్తను ప్రధాని నెహ్రూ నేడు ఖండించారు.

పత్రికలలో పై వార్తను చూసిన తరువాత పంజాబ్ ప్రభుత్వంతో టెలిఫోన్ ద్వారా సంభాషించామనీ, పై వార్త పూర్తిగా నిరాధారమని పంజాబ్ ప్రభుత్వం తెలియజేసినదనీ ఆయన అన్నారు.

పత్రికలలో చాలా చాలా వార్తలు ప్రచురిస్తున్నారనీ, అవన్నీ నిజమైనవి నిజంగా తీవ్రమైన విషయమేననీ అయితే, ఆ వార్తలన్నీ నిజం కావనీ ఆయన అన్నారు.

## 'సత్యమేవ జయతే' టిబెట్ విషయంలో అది సిద్ధించి తీరుతుందని

### దలైలామా ఆశాభావం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

నెహ్రూతో సంభాషణలు జరుపటానికిగాను ఢిల్లీకి వచ్చిన టిబెట్ ఆధ్యాత్మిక అధినేత శ్రీ దలైలామా గౌరవార్థం ఢిల్లీ మేయర్ నిన్న ఒక తేనీటి విందు జరిపారు. ఆ సందర్భంలో మాట్లాడుతూ భారత ప్రభుత్వ చిహ్నంపై ముద్రితమైన "సత్యమేవ జయతే" అనేది అక్షరాలా నిజమై తీరుతుందనీ, ఏనాటికైనా టిబెట్ విషయంలోగూడా "సత్యం జయించి తీరుతుందనే" తన విశ్వాసమనీ అన్నారు శ్రీ దలైలామా.

భారత్-టిబెట్ సత్సంబంధాలు యీనాటివిగాదు. చరిత్రతో పాటుగానే అవి ఏర్పడినాయి. మనది పురాతనమైన చారిత్రిక సత్సంబంధం. టిబెట్‌కు అనేక విధాల మార్గదర్శకంగా వున్న భారత దేశమునకు టిబెటన్లమెంతో ఋణపడి యున్నామనిగూడా వారు అన్నారు.

డిప్యూటిమేయర్ సహనీ శ్రీ దలైలామాకు స్వాగతం ఇచ్చారు.

# ధ్వని-ప్రతిధ్వని

ఊరిలో పెళ్లయితే, కుక్కలకు హడావిడి అని సామెత. అవి ఇంకా నయమే. పెళ్ళి అయితేనే వాటి హడావిడి. ఎప్పుడో పెళ్ళి అవబోతున్నదని కబురు అందీఅందటంతోనే, సంభావన కోసం పరుగెత్తబోయి గోచీలు ఊడగొట్టుకొనేవారు చాలా మంది ఉన్నారు.

ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని విభజించే విషయమై మళ్ళీ ఆలోచించాలని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం నిర్ణయించిందనగానే, రాజకీయవాదులు కొందరు వేస్తున్న ఉరకలు, పడుతున్న తాపత్రయం చెప్పనలవి కాదు.

ఒకవైపున మహారాష్ట్ర, గుజరాత్ ప్రాంతాల ప్రముఖ నాయకులు- వీరి పెళ్ళి బలవంతం పెళ్ళి అని అంతా అంగీకరిస్తున్నారు-విడాకులకు సిద్ధమౌతుంటే, మరోకవైపున విదర్భనాయకులు ప్రత్యేక రాష్ట్రం కావాలని మళ్ళీ నినాదం లేవదీసారు. తోటి మహారాష్ట్రులతో కలిసి గుజరాత్ ప్రజలతో ఒకే రాష్ట్రంలో ఉండటానికి అభ్యంతరం లేదుకాని, సంయుక్త మహారాష్ట్రలో విదర్భ అంతర్భాగంగా ఉండటం కిట్టదంటే, వీరి మనస్తత్వాన్నేమనాలో అర్థం కావటం లేదు. అయితే, ఇన్నాళ్ళు ఏగొడవలు లేకుండా తోటి మహారాష్ట్రులతో విదర్భవారు ఒకే రాష్ట్రంలో కాలం గడపటం వల్ల, ప్రత్యేక విదర్భ రాష్ట్రం కావాలన్నది స్వార్థపరులైన రాజకీయవాదులు లేవదీసిన నినాదం తప్పవేరొకటి కాదని భావించవలసి ఉంటుంది.

విదర్భలో పుట్టిన హడావుడి అటు ఉత్తరాన పంజాబ్‌కు కూడా ప్రాకింది. మాస్టర్ తారాసింగ్ కూడా సంభావనకు సిద్ధమయ్యాడు. ప్రత్యేక పంజాబ్ రాష్ట్రం కావాలని ఆయన చిన్నబాణం లాంటి ఒక ప్రకటన చేశాడు.

ప్రత్యేక వాదం చాలా గొప్ప వాదం అని నోబెల్ బహుమతి ఇచ్చే పెద్దలు నిర్ణయించే పక్షంలో, దాని కిచ్చే నోబెల్ బహుమతి శ్రీ ఎమ్. చెన్నారెడ్డిగారికి చెందాలనటం నిర్వివాదాంశం. ఈ వాదం ఉద్భవించటానికి, అర్థాంతరంగా అరిపోవటానికి కూడా ఆయనే కారకుడు. అటువంటప్పుడు, ఈ హడావుడిలో శ్రీ చెన్నారెడ్డిగారు ఊరుకుంటారా? అనంభవం. అయితే, తారాసింగ్ వలెగాక, శ్రీ చెన్నారెడ్డిగారు కాస్త మెహమాట పడుతున్నట్టు కనిపిస్తున్నది. లేకపోతే, విద్యార్థుల సభలో ఈ విషయం గురించి డొంకతిరుగుడుగా ప్రస్తావిస్తారా? లేక ఇది అతి తెలివా? ఏది ఏమైనప్పటికీ, శ్రీ చెన్నారెడ్డిగారు విద్యార్థుల సభలో ఈ ప్రసక్తి తేవటమేమి, విద్యార్థులకు ఆయన చేసిన ఉద్బోధ లేమి ఆయన నిజంగా ఎంత తెలివితక్కువతనాన్ని ప్రదర్శించారో వ్యక్తం చేసినవి. అనవలసిన మాటను నిక్కచ్చిగా అనలేక, ఒక విధంగా ప్రారంభించి, మధ్యలో నాలుక కరుచుకొని, నానా అవస్థా పడ్డారాయన. తానైతే విశాలాంధ్రను బలపరచాలనే అనుకుంటున్నారట. కానైతే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణా పట్ల ప్రదర్శిస్తున్న నిరాదరణ మూలంగా, రాష్ట్రప్రభుత్వం అనుకోకుండానే ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర నినాదం తిరిగి తల ఎత్తేటట్లు చేస్తున్నారట. ఆయన ఆలోచనలు మాత్రం ఈ విధంగా పోవటం లేదట. ఇలా మర్మగర్భంగా బెదిరింపు తర్వాత, ఈ బెదిరింపు ఆచరణలో పెట్టడానికి రంగాన్ని సిద్ధం చెయ్యటానికా అన్నట్లు విద్యార్థులకు కొంత హితోపదేశం చేశారు. విద్యార్థులు రాజకీయాలతో ప్రమేయం పెట్టుకోరాదనటం ఛాందస వాదం అన్నారు. ప్రస్తుత విద్యార్థుల సంఘం(నేషనల్ యూనియన్ ఆఫ్ స్టూడెంట్స్)ప్రభుత్వం మద్దతుతో పనిచేస్తున్నదికాబట్టి, స్వతంత్రంగాను, బాధ్యతాయుతంగాను వ్యవహరించగల కొత్త సంస్థను విద్యార్థులు ఏర్పాటు చేసుకోవాలని ఆయన హితబోధ చేసారు.

ఇంతకీ, రాజాజీ స్థాపించిన స్వతంత్ర పార్టీలో చేరటానికి తహతహలాడుతున్న శ్రీ చెన్నారెడ్డిగారు కుంభకోణం ఎప్పుడు వెళ్ళి వచ్చారో?

—"కూచిమంచి"

## భారతదేశంలో కొత్త కులాలు

### శ్రీ కుశ్వంత్ సింగ్ ప్రసంగం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5

"కొత్త, పాతలు" అనే శీర్షిక క్రింద ఆకాశవాణి ప్రసారంచేస్తున్న ప్రసంగ పరంపరలో, శ్రీ కుశ్వంత్ సింగ్ సెప్టెంబరు 2న ప్రసంగిస్తూ, మన దేశంలో సర్వత్రా కులతత్వం యింకా విజృంభిస్తూనే వుందనీ, పరిపాలనా వ్యవస్థపేరుతో బ్రిటిష్ వారు ఒక నూతన వర్ణవ్యవస్థను నెలకొల్పి పోయారనీ, దేశం అంతటా యీనాడు పరిపాలనా వ్యవస్థలోని యీ వర్ణ విభేదాలు బహు శ్రద్ధగా పాటించబడుతున్నాయనీ అన్నారు.

బ్రిటిష్‌వారు మన దేశాన్ని ఖాళీచేసి పెట్టి వెళ్లిపోయేవరకు ఐ.సి.ఎస్. ఉద్యోగులు అగ్రకులజులుగాఉండేవారు. వారికి ఉన్న అధికారాన్నిబట్టి, హక్కుల్ని బట్టి, వచ్చే జీతాన్ని బట్టి, వారికి మన సాంఘిక జీవితంలో ప్రముఖ స్థానం ఉండేది. వారి వారసులైన ఐ. ఏ. ఎస్. వారికి యీకాలం అంత అగ్రస్థానం రాలేదుగాని క్రమంగా వచ్చి తీరుతుందనడంలో సందేహంలేదు.

బహిరంగ పోటీలో ఉత్తీర్ణులై స్వశక్తితో పైకివచ్చిన వారు గనుక వారికి ఆ స్వాభిమానం ఉండడంలో ఆశ్చర్యంలేదు. అయితే అధికార పదవులను ఏలాగో చేజిక్కించుకొని అగ్రకులజులవలె అహంభావం ప్రదర్శించే రాజకీయ వేత్తలకు మాత్రం ఇది వర్తించదు. ఎందువల్లనంటే, ఒకటి, వారు మామూలుగా అధికారంలోకి రావడానికి అవలంభించే పద్ధతులు అంత మెచ్చుకోదగినవి ఏమీకావు. రెండు, వారు తమ స్వాభిమానాన్ని కులీనతను ప్రదర్శించే పద్ధతి మోటుగా మొరటుగాఉండి కంపరం ఎత్తిస్తుంది.

కులతత్వం అనగానే హిందువులకేసి అందులోను బ్రాహ్మణులకేసి వేలెత్తి చూపటంమనకుపరిపాటి. ఈవిషయంలో నిజానికి మనలో ఎవ్వరికీ యితరుల్ని విమర్శించే హక్కులేదు. ఎందుకంటే మన అందరిలోను ఆ లోపాలు ఉన్నాయి. కులతత్వం ప్రదర్శితమయ్యే తీరు వేరుగావచ్చుగాని, హిందువులలోనే కాదు. మహమ్మదీయులలోను, క్రైస్తవులలోనూ, సిక్కులు గూడా ఆ కులతత్వం బాగా వేరుపాటుకుని ఉంది.

### కొత్త కులం

పాత కులాలకీ, కొత్త కులాలకీ ఉన్న తేడా ఏమిటంటే, ఇది వరకు కులాలు పుట్టుకను బట్టి నిర్ణయం అయేవి. ఇప్పుడు అవి స్వార్జితం. ఈ నూతన వర్ణ వ్యవస్థ జన పదాలలోకంటే నగరాలలో ఎక్కువగా వ్యాపించి ఉంది. ఈ వ్యవస్థ వల్ల కలుగుతున్న ఫలితాలు విషాదకరమైనవనడం కంటె హాస్యాస్పదమైన వనడం సముచితంగా ఉంటుంది. పాత వర్ణ వ్యవస్థలో వలెనే కొత్త వర్ణ వ్యవస్థలో కూడా అగ్రకులాల వారనీ, నీచ కులాల వారనీ ఉన్నారు. వారే గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు భారతీయ ఉద్యోగులకు న్యూఢిల్లీ మెట్రా వంటిది. పోతే యీ వర్ణ వ్యవస్థలోని కొందరు శ్రీమతుల కులం ఏదో చెప్పకోవడం మామూలు మనుషులతరం కాదు.

జబల్పూర్, సెప్టెంబర్ 8

పార్వార్ గ్రామం సమీపంలో ఒక బస్సు తలక్రిందులైన ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించాడు, మరి 20 మంది గాయపడ్డారు.

## జాతీయ కార్మిక సంఘంపైచిన్నచూపు!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7

కొత్తగూడెం బొగ్గుగనుల జాతీయ కార్మిక సంఘం సభ్యులను గనుల యజమానులు చిన్నచూపు చూస్తున్నారనీ, జాతీయ ట్రేడ్ యూనియన్ సభ్యులపట్ల "కక్ష సాధింపు"వైఖరిని అవలంబిస్తూ, కొందరికి ప్రమోషన్లు యివ్వక పోగా, క్రింది ఉద్యోగాలకు దింపుతున్నారనీ, బోనస్ చెల్లింపు విషయంలో జాతీయ కార్మిక సంఘ సభ్యుల యెడ వివక్షత చూపుతున్నారని వచ్చిన ఆరోపణలు కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ విచారణలో వున్నాయని లోక్‌సభలో కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ అబిద్ అలీ తెలిపారు. భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌తో యజమానుల సంబంధ బాంధవ్యాలు బాగానే వున్నాయన్నారు.

## భాక్రా ఆనకట్టకు మరమ్మతులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7

భాక్రా ఆనకట్ట వద్ద ఇటీవల ఇబ్బడిన్న భాగాలను మరమ్మతుచేసే విషయమై సలహాదార్ల సంఘం రూపొందించిన సిఫార్సులను భాక్రా కంట్రోల్ బోర్డు ఆమోదించినది.

ఆనకట్ట సలహా సంఘంలోనూ, పాలక వర్గంలోనూ బోర్డు విశ్వాసం ప్రకటించినది. పైసంఘాలలో అమెరికన్ నిపుణుడు శ్రీ స్టోరం పూర్తి సభ్యుడు.

## ఉక్కు ఉత్పత్తి పెరిగే అవకాశం

హైదరాబాద్, సెప్టెంబర్ 8

అతి త్వరలో ఇండియా ఉక్కు ఫ్యాక్టరీలలో 20లక్షలటన్నులకు ఉత్పత్తి పెరుగనున్నది. ఇక అయిదారు మాసాలలో ఉక్కు, ఇనుము కొరత తీరగలదని, కోటాలు బాగా పెచ్చుగాయివ్వగలమనీ హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలోని ఇనుము, ఉక్కు కోటా వ్యాపారస్థులు సమర్పించిన మెమొరాండమ్‌కు సమాధానం చెప్తూ భారత స్టీల్ కంట్రోలర్ శ్రీ ఎ. ఘోష్. భారాగారు నిన్న యిక్కడ చెప్పారు. ఉక్కు, ఇనుము మన అవసరాలకన్నా యెక్కువే తయారవుతున్నందున రాయితీలు లక్షల టన్నులు యెగుమతికి గూడా అనుమతించామన్నారు శ్రీ బాం.

## ఆలిండియా రేడియో సంగీత పోటీలు

హైదరాబాద్, సెప్టెంబర్ 7

ఆలిండియా రేడియో హైదరాబాద్ కేంద్రంలో ఈ నెల 7వ తేదీనుంచి 10వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 10-30 ల నుంచి కర్ణాటక, హిందూస్థానీ బాణీలో సరళ, శాస్త్రీయ సంగీత పోటీలు జరుపుతున్నారు. మొదటి రెండు రోజులు కర్ణాటక సంగీతంలోను, 9,10 తేదీలలో హిందూస్థానీ సంగీతములోను పోటీలు జరుగుతాయి. శ్రోతలకు గూడా ప్రవేశం ఉన్నది

కరాచీ, సెప్టెంబర్ 7

ప్రధాని నెహ్రూకు పాకిస్తాన్ రావలసిందిగా తాను ఆహ్వానించిన మాట నిజమేనని జనరల్ అయూబ్ ఖాన్ నేడు ఇక్కడ ధృవపరిచారు.

## కలకత్తా పరిస్థితి

### ఉన్నతాధికారుల పరిశీలన

కలకత్తా, సెప్టెంబర్ 7

నగరంలోను, బజారాలోను, గత వారం జరిగిన అల్లర్ల ఫలితంగా ఉద్భవించిన పరిస్థితిని పోలీసు, సైనిక అధికారులతో కూడుకొన్న ఉన్నత స్థాయి సమావేశం ఈ రోజున సచివాలయంలో ముఖ్యమంత్రి గదిలో సమీక్షించినది.

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి డాక్టర్ రాయ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. రే, ఐ. జి. పి. శ్రీ పౌన్. ఎన్. సర్కార్, కలకత్తా పోలీస్ కమిషనర్ శ్రీ ఘోష్ చౌదరి పాల్గొన్నారు.

అంతకుముందు విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి పోలీసు కాల్పులపై విచారణ జరిపించాలనే విషయాన్ని గురించి ఇమిత వరకు ఏమీ ఆలోచించలేదని అన్నారు.

## దేశంలో యూనివర్శిటీ విద్య అభివృద్ధి

భువనేశ్వరం, సెప్టెంబర్ 8

సెప్టెంబర్ 4వ తేదీ, శుక్రవారం నాడు విడుదలయిన ఫిలిండియాను వారి డాక్యుమెంటరీ చిత్రంలో ఇండియాలో యూనివర్శిటీ విద్యాభివృద్ధి వివరించబడింది.

బౌద్ధ, ముస్లిం యుగాలలో ఉన్నత విద్య ఎట్టి పరిణామాలు చెందిందీ, గత శతాబ్దిలో యూనివర్శిటీ విద్య ఎలా అభివృద్ధి చెందిందీ, యీ చిత్రం ద్వారా తెలుసుకోవచ్చును. తొమ్మిదో యీ నాడు యూనివర్శిటీ విద్య వైజ్ఞానిక, పారిశ్రామిక అభివృద్ధికి దోహదంగా ఎలా ప్రభవిస్తున్నదీ కూడా ఇందులో చిత్రీకరించబడింది.

## "రోటీ అడిగితే లాఠీ"

### బెంగాల్ ప్రభుత్వ వైఖరికి ఆంధ్ర కమ్యూనిస్టుల నిరసన

హైదరాబాద్, సెప్టెంబర్ 8

చవుకగా ఆహార పదార్థాలు లభింపజేయాలని, కరువుపరిస్థితులను నివారించాలని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పక్షాలు బెంగాల్ ప్రజా ఉద్యమనాయకులతో శాంతియుతంగా సంఘాలు ఏర్పరిచి, ఆహార పరిస్థితిని చక్కదిద్దవలసిందిపోయి, రోటీ అడిగిన వారిపై లాఠీలు ప్రయోగించి, కాల్పులు సాగించి, అరెస్టులు చేస్తూన్న, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ దమననీతిని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కౌన్సిల్ వారు తీవ్రంగా నిరసిస్తూ ఈ నెల 4-7 తేదీల మధ్య జరిగిన సమావేశంలో తీర్మానం చేశారు. బెంగాల్ కాల్పులలో 27 గురు మరణించినట్లు, వందలకొద్దీ ప్రజలు గాయపడినట్లు, శాసన సభ్యులతో సహా మొత్తం ఇంతవరకు ఎనిమిది వేల మంది ఆహారోద్యమ సందర్భంగా అరెస్టయినట్లు తీర్మానంలో పేర్కొన్నారు.

గ్రాహామ్స్‌టౌన్ (ఈస్టరన్ కేప్) సెప్టెంబర్ 7

గ్రాహామ్స్‌టౌన్ నుంచి వెళ్ళే మార్గంలో తెంపు కార్లు ఢీకొన్న ప్రమాదం ఫలితంగా ఎనిమిది మంది మంటలలో కాలిపోయారు, మరి ముగ్గురు తీవ్రంగా గాయపడారు.

## అలెప్పీ జిల్లాలో కమ్యూనిస్టులు, ప్రత్యర్థి వర్గాల మధ్య కొట్లాట

### 25 మందికి గాయాలు

త్రివేంద్రమ్, సెప్టెంబర్ 8

అలెప్పీ జిల్లాలోని మవెలిక్కారా అనే గ్రామంలో నిన్న రాత్రి కమ్యూనిస్టులకీ, కమ్యూనిస్టేతరులకీ మధ్య కొట్లాట జరిగి దాదాపు 25 మంది వరకు గాయపడ్డారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ సన్మానోత్సవం సందర్భంగా స్థానిక కమ్యూనిస్టులు నిన్న రాత్రి గ్రామంలో ఊరేగింపు జరిపారు. దారికి నిరసనగా ప్రత్యర్థి వర్గానికి చెందిన ప్రజలు దారి పొడుగునా కపాలాలు, పాత చెప్పులు, చీపురు కట్టలు మొదలైన వాటిని గెడ కర్రకు గుచ్చి వేలాడ దీయటంతో కమ్యూనిస్టులకు కోపం వచ్చి క్రమేణా అది పెద్ద కొట్లాటకు దారితీసినది. గెడ కర్రలకు గుచ్చిన కపాలాలు మొదలైన వాటిని కమ్యూనిస్టులు ఊడదీయటానికి ప్రయత్నించారట. కొట్లాటలో ఒకరిపై ఒకరు రాళ్ళు విసురుకొని, కర్రలతో కొట్టుకున్నారు.

## చెవి జోడు!

మాస్కో: కొందరు సోవియట్ విజ్ఞాన శాస్త్రవేత్తలు సెమి కండక్టర్లను ఉపయోగించి వినడానికి అనువైన ఒక కళ్ళజోడును తయారు చేసారు. కళ్ళజోడు ఫ్రేములోని ఒకప్రక్కకడ్డికి "వాల్యూమ్ మోడ్యులేటర్ధు," మరొకప్రక్క కడ్డికి "టింబ్రి మోడ్యులేటర్ధు" ఫిట్ చేయటం జరుగుతుంటాయి. చిన్న బిళ్ళ రూపంలో బ్యాటరీ కళ్లజోడుచట్రానికి తగిలించి ఉంటుంది.

## చంచల్‌గూడ స్టూడెంట్స్ యూనియన్

హైదరాబాద్, సెప్టెంబర్ 7

చంచల్‌గూడ బహుళార్థ సాధక ఉన్నత పాఠశాల విద్యార్థి యూనియన్‌కు ప్రధాన కార్యదర్శిగా అన్వర్ మహమ్మద్ ఖాన్, ఉపాధ్యక్షులుగా ఆలీ రాజా సిద్దికీ యెన్నికైనారు. తెలుగు విభాగముకు ఉపాధ్యక్షులుగా మొహిసుద్దీన్, కార్యదర్శిగా హనుమయ్య గారలు నిన్న ఎన్నికయ్యారు.

## శ్రీహరి నాగభూషణం మరణం

విజయవాడ, సెప్టెంబర్ 7

ప్రముఖ సంగీత విద్వాంసుడు శ్రీ హరి నాగభూషణం నేటి ఉదయం బందరులోని స్వగృహంలో మరణించారు. ఆయనవయస్సు 70 సంవత్సరాలు. వృత్తిరీత్యా ఆయన న్యాయవాది. గాత్రం, వయొలిన్ సంగీతంలో ఆయన ప్రావీణ్యం సంపాదించారు.

## వినాయక చవితినాడు రామాయణ గోష్ఠి

హైదరాబాద్, సెప్టెంబర్ 8

వినాయక చవితినాడు సాయంత్రం వేమనాంధ్రభాషా నిలయం (నాంపల్లి)లో శ్రీ ఆత్మకూరు గోవిందాచార్యులు వాల్మీకి రామాయణాన్ని గురించి ఉపన్యసించారు. ఈ ఆదికావ్యం విఘ్నాధిముతో ప్రారంభమై సుఖాంతమైందనీ, శ్రీరామాత్మ సర్వమాత్మకై విలసించుటతో ప్రారంభమైన యీ మహాకావ్యం పరమాత్మ జీవాత్మకై విలసించుటతో అంతమౌతుంది. రామాయణం భక్తి కావ్యం. ఆశోక శోకసముద్రంవంటిది. ఎవరి అనుభూతులనుబట్టి వారు యీ మహా సాగరంలోనించి ముత్యాలు, మణి క్యాలు తరిచి తీయవచ్చును అంటూ 'రామాయణం'లో కొన్ని కొన్ని సర్గలు మంత్రస్థమైనవనీ, వాటినిభక్తి శ్రద్ధలతో పారాయణ చేసేవారు రోగ విముక్తులు కాగలరనీ శ్రీ ఆచార్యులు గార్లు తమ స్వానుభవమును వివరించారు.

తర్వాత శ్రీ చిల్లర భావనారాయణ గారు తమ 'వైదేహిని?' అన్న వచన గేయనాటికలో భాగాలు చదివారు. శ్రీ ఆచార్యులుగారిగోవింద రామాయణం'లోనించి రసవత్తర ఘట్టాలను శ్రీ కామరాజు గడ్డ రామచంద్రరావు గారు చదివి వినిపించారు. సభకు అడ్వొకేట్ శ్రీ వి. వి. సుబ్బారాయుడుగారు అధ్యక్షత వహించారు.

## నగర దళితజాతీయ సంఘం

హైదరాబాద్, సెప్టెంబర్ 4

హైదరాబాద్ నగర దళితజాతీయ సంఘం కార్యకర్తల సమావేశం గత రాత్రి అత్తపురం బస్తీలో శ్రీ బి. యం. ఛాత్రీ అధ్యక్షతన జరిగింది. హరిజనులు, దళిత జాతీయుల పురోభివృద్ధి అవశ్యకతను గురించి, వారి అవసరాలను గురించి సర్వశ్రీ జి. ముత్యాలరావు, పి. లక్ష్మయ్య, జి. నర్సింహులు ప్రభృతులు సూచనలు చేశారు.

## హుగ్లీనదిలో బోటు ప్రమాదం: ఐదుగురి మరణం

కలకత్తా, సెప్టెంబర్ 8

కలకత్తా రేసుకుచెందిన "ఎంపైర్ ఓబెరాన్" బోటు నిన్న హుగ్లీలో మునిగిపోయిన ఫలితంగా పోర్టు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ శ్రీ పౌచ్. సి. బోస్ మరణించారు.

ముగ్గురు ఇతర అధికార్లు, మరో వ్యక్తి కనిపించటం లేదు.

బోటులో ఐదుగురు అధికారులతో సహా 39 మంది మిష్నపూర్ జిల్లాలోని హాల్దియాకు వెడుతుండగా ఈ సంఘటన జరిగినది.

మునిగిపోయిన వారిని నేడు బైటికుతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కనిపించని నలుగురికోసం వెతికే పని వృథా అయినది.

84 మంది ఎలాగో నదిలో ఈది ఒడ్డు చేరుకున్నారు.

## కొత్తరకం పోస్టుకార్డులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7

హిందీ, ఇంగ్లీషూ కలిసి అచ్చువేసిన కొత్తరకం పోస్టుకార్డు 1959 సెప్టెంబరు 9న ప్రవేశపెట్టబడుతుంది. ఆర్డినరీ, సర్వీసు, తరగతులకు చెందిన సింగిలు, రిప్లయి, లోకల్ డెలివరీ కార్డులు అన్నీ కూడా యీ కొత్తరూపంలో వెలువడుతాయి.

కార్డు మీద హిందీ, ఇంగ్లీషూ రెండూ ఉంటాయనేది తప్పిస్తే, కొత్త దానికి పాతదానికీ ఉన్నదేమీ ఉండదు. మొదట యీ కొత్తరకం పోస్టు కార్డులు బొంబాయి, కలకత్తా మద్రాసు, న్యూఢిల్లీలలో అమ్ముతారు. క్రమేణీ యితర పోస్టు ఆఫీసులలో కూడా అమ్మడం ప్రారంభిస్తారు. నిల్వ ఉన్న పాతరకం కార్డులు అన్నీ ఖర్చు అయిపోయే వరకు వాటిని కూడా అమ్ముతూనే ఉంటారు.

## నిరాయుధీకరణ కమిషన్ సమావేశం

ఐక్యరాజ్య సమితి, (న్యూయార్క్) సెప్టెంబర్ 7

పరిమిత ఆయుధీకరణ విషయమై అగ్రరాజ్యాల ప్రతిపాదనలను పరిశీలించటానికి గాను, 82 దేశాలకు సభ్యత్వం గల నిరాయుధీకరణ కమిషన్ వచ్చే గురువారంనాడు సమావేశమౌతుంది.


ఏజంట్లు కావలెను

ఆకర్షణీయమైన నమూనాలతోనున్న ఆఫ్ సెట్ క్యాలండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు మంచి కమిషన్‌పై ఏజంట్లు కావలెను. 25 న. పై. స్టాంపుతో వివరాలకు వ్రాయండి.

Ajanta Art Calendar Mfg Co., P. B. No. 255, Madras-1

డాక్టర్ అవండి!

మీరు ఇంటివద్ద కూర్చునే పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వంచే రిజిష్టరు కాబడిన కాలేజీనుంచి డిప్లొమాను పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

INDIAN INSTITUTE OF HOMEOPATHY (H-23) Goal Bagh, Amritsar.

శ్రీయోగాశ్రమము, వాత్తేరు

డాక్టర్లకు సాధ్యముగాక వదిలివేయ బడిన అన్ని వ్య

## మూసీ ప్రాజెక్టు వద్ద సబ్ పోస్టాఫీసు

మూసీప్రాజెక్టు, సెప్టెంబరు 2

మూసీ ప్రాజెక్టువద్ద డిపార్టుమెంటల్ గానే సబ్ పోస్టాఫీసు యేర్పాటుచేశారు. దీనికి సెప్టెంబరు 1వ తేదీన స్థానిక పోస్టల్ ఇనస్పెక్టర్ శ్రీ మూర్తిగారు ప్రారంభోత్సవం చేశారు. చిత్తలూరు, మాధారం, ఇటుకులపాడు, పెద్ద కొండూరు, ఆకారం, వల్లాల, గురిజాల, శాలిగౌరారం, ఉండుకూరు, కడపర్తి, నోముల గ్రామాలకు యిక నుంచి ఉత్తరాలు వ్రాశేవారు వయా నకరికల్లు అనక, వయా మూసీ ప్రాజెక్టు అని వ్రాయవలెను.

## కోసిగి చేనేత సహకార సంఘం

కోసిగి, సెప్టెంబర్ 3

కోసిగి చేనేత సహకార సంఘమునకు ఆగస్టు 25 వ తేదీన జరిగిన ఎన్నికలలో శ్రీ అచ్చుగట్ల లక్ష్మయ్యగారిని అధ్యక్షులుగను, దోమ సిద్దన్న కార్యదర్శిగను, అడికె శాయన్న ఉపాధ్యక్షులుగను, వన్నెకారి చంద్రప్ప కోశాధికారిగను ఎన్నికయ్యారు. అడికె బాలరాం సెంట్రల్ బ్యాంకుకు ఎన్నికయ్యారు.

## సర్వేలులో గ్రామ సహాయక శిక్షణ శిబిరం

నారాయణపురం, సెప్టెంబర్ 3

ప్రథమ స్థాయి సమాజ వికాస కేంద్రమునకు చెందిన సర్వేలు గ్రామంలో గత నెల 28 వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు గ్రామ సహాయక శిక్షణ శిబిరం నిర్వహించారు. 50 మంది గ్రామ సహాయకులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, రసాయనిక ఎరువులు, పచ్చిరాళ్ళు ఎరువులు, సస్య రక్షణ, పశు సంరక్షణ, నీటి పారుదల, సాంఘిక విద్య మొదలగు విషయములలో శిక్షణ లభించింది.

శిక్షణ శిబిరమును శ్రీ వి. పుల్లారెడ్డి ప్రారంభించారు. శ్రీ ఆనందరావు వ్యవసాయ విస్తరణాధికారి, డాక్టర్ సీతారామయ్యగారు, శ్రీ వి. విశ్వం, సాంఘిక విద్యా విస్తరణాధికారులు ఉపన్యసించారు.

## వెలుదండలో బడి పిల్లలకు ఉచిత భోజనం

వెలుదండ, సెప్టెంబర్ 7

గ్రామ సర్పంచ్ శ్రీ బి. ముత్యాలుగారి అధ్యక్షతన గ్రామంలో చందాలు వసూలుచేసి, బడిపిల్లలకు మధ్యాహ్న భోజనం ఉచితంగా పెట్టిస్తున్నారు. దీనివల్ల పేద పిల్లలు బాగా బడికి వస్తూన్నారు.

గ్రామంలో అసువత్రి ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని, స్థానికంగా ప్రజల వుండి కొంత సహాయం కూడా లభించగలదని శ్రీ పూరి కాలస్వామి గుప్తగారు తెలుపుతున్నారు.

## పశుల కాపరి ప్రాణ గండం

రంగాపురం, సెప్టెంబర్ 4

పదహారు సంవత్సరాల వయసుగల పశువుల కాపరి, ఉప్పొంగి వస్తున్న ప్రవాహ మధ్యంలో యెద్దులతో సహా యిరుక్కు పోయాడు. ఒక యెద్దు మీద యెక్కి, పదహారు మైళ్ళు ప్రవాహంలో ప్రయాణంచేసి, రాఘవరెడ్డి పేటలో తేలాడు. రెండవ యెద్దు ప్రవాహంలో కొట్టుక పోయిందట. —మా. వి.

## భాజాపూర్ చెరువులకు గండ్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 7

మెదక్ జిల్లా, భాజాపూర్ గ్రామానికి చెందిన మూడు కుంటలకు గండ్లు పడినాయి. ఆయకట్టు భూములన్నీ యిసుకతో మేటవేసినాయి. 8 పేరు పనులు త్వరితగా మొదలు పెట్టించాలని వార్డింగ్ మండల్ లోని భాజాపూర్లు కాంగ్రెస్ యూనిట్ అధ్యక్షుడు ప్రభుత్వానికి వ్రాశారు. ఈ గండ్లుపడ్డ చెరువు ఆయకట్టులో చాలా భాగం హరిజనుల భూములేనట.

## శంకరంపేట మండలి కాంగ్రెస్

శంకరంపేట, సెప్టెంబర్ 4

ఆంధ్రులు తాలూకా శంకరంపేట మండలి కాంగ్రెస్ కు యీరోజు అతి ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. కృష్ణమాచార్లు అధ్యక్ష మెజారిటీతో ఎన్నికయ్యారు: శ్రీ పి. శరణయ్య గోడు, మెట్రాటి నారాయణగారలు (1వ యూనిట్); శ్రీ చంద్రుపట్ల మల్లయ్య, మెట్రాటి రామమయ్యగారలు (2వ యూనిట్) శ్రీ పడాల పన్న విఠల్, యర్ర భూమయ్యగారలు (థ్రూడవ యూనిట్)

## కొరియా ఏకీకరణకు కమ్యూనిస్టు పక్షం ఆటంకాలు

### ఐక్యరాజ్య సమితి కమిషన్ ప్రకటన

ఐక్యరాజ్యసమితి, (న్యూయార్క్) సెప్టెంబర్ 7

కొరియా ఏకీకరణ కోసం చేస్తున్న ప్రయత్నాలను ఉత్తర కొరియాలోని కమ్యూనిస్టు అధికారులు భగ్నం చేస్తున్నట్టు ఐక్యరాజ్య సమితి కమిషన్ నేటి రాత్రి ప్రకటించినది.

కొరియా ఏకీకరణ, పునరావాస వ్యవహారాల పరిష్కారానికి గాను ఐక్యరాజ్య సమితి పై కమిషన్‌ను నియమించినది.

కమిషన్ నివేదికను నేటి రాత్రి ప్రకటించారు.

ఐక్యరాజ్య సమితి లక్ష్యాలను సాధించటంలో కమ్యూనిస్టు అధికారులు సుముఖ భావం ప్రదర్శించటం లేదని నివేదికలో పేర్కొన్నారు.

వచ్చేవారం సమావేశం కానున్న జనరల్ అసెంబ్లీ పై నివేదికను చర్చిస్తుంది.

ఏకీకరణ జరిగితేనే సుస్థిరత్వం, అభివృద్ధి సాధ్యమనీ, కమ్యూనిస్టు పక్షం విముఖంగా ఉన్నంతకాలం తమ ప్రయత్నాల వల్ల ప్రయోజనం లేదని నివేదికలో కమిషన్ పేర్కొన్నది.

కమిషన్ సభ్యత్వదేశాలివి: ఆస్ట్రేలియా, చిలీ, ది నెదర్‌లాండ్స్, పాకిస్తాన్, ఫిలిప్పైన్స్, థాయిలాండ్, టర్కీ.

## ఇండియా-చైనా సరిహద్దు సంఘటనల పట్ల ఇండోనీషియా వైఖరి

జకార్తా, సెప్టెంబర్ 7

ఆసియాలో కెల్లా పెద్దదేశాలైన ఇండియా, చైనాలు తమ సరిహద్దు వివాదాలను పెద్ద రభస లేకుండా శాంతియుతంగా పరిష్కరించుకోగలవని ఇండోనీషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో నేడు ఆశాభావం ప్రకటించారు.

సరిహద్దు సంఘటనలపై ఒక పత్రికా ప్రకటనలో ఆయన పై విధంగా పేర్కొన్నారు.

## భూటాన్ గ్రామాలలో చైనీస్ సైనికుల దురాగతాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

టిబెట్ భూ భాగంలోని భూటాన్ గ్రామాలలో భూటాన్ ప్రభుత్వ అధికారుల నుంచి ఆయుధాలను, మందుగుండు సామగ్రిని, గుర్రాలను చైనీస్ సైనికులు స్వాధీనం చేసుకొన్నారు.

నేడు లోక్‌సభలో ప్రధాని నెహ్రూ సమర్పించిన శ్వేత పత్రంలో ఈ విషయం ఉన్నది.

ధోచుకున్న వస్తువులను తమకు తిరిగి ఇప్పించ వలసిందిగా భూటాన్ భారత దేశాన్ని కోరినది.

టిబెట్ భూ భాగంలో భూటాన్ దేశానికి చెందిన గ్రామాలు ఎనిమిది ఉన్నాయి.

## భారత భూభాగంలో చైనీస్ విమానాల విహారం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7

గత అక్టోబర్, నవంబర్ నెలలలో చైనీస్ విమానాలు పక్కు సార్లు భారత భూభాగంపై విహరించినట్టు ప్రధాని నెహ్రూ నేడు లోక్ సభకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.

గత డిసెంబర్ నెలలో భారత దేశం చైనా ప్రభుత్వానికి ఆక్షేపణ తెలిపినట్టు కూడా ఆయన వెల్లడించారు.

## టిబెట్‌కు సర్వ స్వతంత్ర ప్రతిపత్తి

### దలైలామా ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7

టిబెట్‌పై చైనా దురాక్రమణచేసినట్టు 1950 వ సంవత్సరంలో ఐక్యరాజ్య సమితికి చేసిన ఫిర్యాదును పునరుద్ధరించనున్నట్టు దలైలామా నేడు మరోసారి స్పష్టం చేసారు.

నేటి సాయంత్రం ఇక్కడ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ ఎఫైర్స్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రకటించారు.

చైనా టిబెట్టులో తిష్టవేయటం దురాక్రమణను కొనసాగించటమేనని ఆయన అన్నారు.

1950 నవంబర్ సంవత్సరంలో మొదటిసారి ఎత్ స్సాల్వడార్ ఫిర్యాదుచేయటం జరిగినది.

అయితే బిటన్ స్థైర్యం బలహీనంగా అప్పట్లో ఫిర్యాదును ఉపసంహరించటం జరిగినది.

టిబెట్ ప్రత్యేకమైన జాతీయతనీ, టిబెట్టులకు సర్వస్వతంత్ర ప్రతిపత్తి కలదనీ దలైలామా అన్నారు.

## పంచవర్ష ప్రణాళికా ప్రచారం

### నిజామాబాదులో "ప్రదర్శనం"

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7

పంచవర్ష ప్రణాళిక ద్వారా [illegible] అభ్యుదయాన్ని [illegible] ప్రజా సమూహాలకు, [illegible] శాఖ నిజామాబాదులోని [illegible] నెల 10వ తేదీనుండి ఒకవారంరోజులపాటు "ప్రజల ప్రణాళిక" అన్న శీర్షికతో ఒక ప్రదర్శనాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

తొలి పంచవర్ష ప్రణాళిక ద్వారా సాధించిన అభివృద్ధిని వివరించే సమూనాలు, ఫొటో గ్రాఫులు, చార్టులు, పటాలు, ద్వితీయ ప్రణాళికా లక్ష్యాలను వివరించే పరికరాలు అందులో ప్రదర్శించబడతాయి. ఖిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీలోని మరకొలిమి నమూనా, భాక్రా, హీరాకుడ్, నాగార్జునసాగర్ డాములనమూనాలు, అంతా ఉక్కుతో తయారైన రైలుపెట్టె నమూనా, విశాఖపట్టణం నౌకా నిర్మాణ కేంద్రంలో నిర్మించిన ఒక నౌక నమూనా, బెంగుళూరులోని హిందుస్థాన్ విమాన ఫ్యాక్టరీలో తయారైన జెట్ విమానం, హెచ్. టి. 2 విమానం నమూనాలను యిందులో చూడవచ్చును.

## షాద్‌నగర్ సమారాధన

సంగారెడ్డి, సెప్టెంబర్ 8

భాద్రపద శుద్ధ పాడ్యమి రోజున షాద్‌నగర్ వర్తకులందరూ శివాలయం వద్ద శ్రావణ సమారాధన జరిపారు.

మూడు నేల ముందికి ఆనాడు అన్నదానం గూడా జరిగిందట.

## ఫసల్‌వాడి స్కూలు భవనం

సంగారెడ్డి, సెప్టెంబర్ 5

పట్టం చెర్వు జిల్లాపరు చెందిన ఫసల్‌వాడి గ్రామంలో జిల్లా బోర్డు వారు కట్టించిన స్కూలు బిల్డింగు కట్టిన నాల్గు మాసాలకే పడిపోయింది.

## దోమకొండ పద్మశాలీ సంఘం

దోమకొండ, సెప్టెంబర్ 3

మార్కండేయ మందిరంలో ఆగస్టు 30వ తేదీన జరిగిన పద్మశాలీ సంఘవార్షిక సమావేశంలో నూతన కార్యవర్గమును ఎన్నుకొన్నారు. శ్రీ బొమ్మెర కాశెయ్యగారు అధ్యక్షులు, బొడ్డుల పెద్ద వరసయ్యగారు కార్యదర్శిగాను ఎన్నికయ్యారు.

## నగరంలో నంబూద్రిపాద్ కార్యక్రమం

హైదరాబాద్, సెప్టెంబర్ 8

కేరళ కమ్యూనిస్టు మాజీ ముఖ్యమంత్రి శ్రీ శంకరన్ నంబూద్రిపాద్ యీ నెల 12 వతేదీ సాయంత్రం 6-30గంటల కుబర్క్-పురలోనిఆంధ్రయువతీమండలి వెనుకవైపు మైదానంలో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తారు. సభకు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షత వహిస్తారు. మర్నాడు ఉదయం గం 9-30 లకు సరోజినీదేవి హాలులో శ్రీ జయసూర్య అధ్యక్షతన జరిగే సభలో ఉపన్యసిస్తారు.

## ధరవరలు

### కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

మంగళవారం, 8-9-1959

| ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్, అం. ప్ర. | | |
|---|---|---|
| సన్న బియ్యము | 70-0-0 | 77-0-0 |
| దొడ్డు బియ్యము | 61-8-0 | 68-0-0 |
| అక్కులు,, | 62-8-0 | 65-0-0 |
| 19 నెం. బి॥ | 64-0-0 | 67-0-0 |
| తెల్ల జొన్నలు | 47-0-0 | 48-4-0 |
| చట్టి ,, | 39-4-0 | 41-0-0 |
| పసుపు | 88-0-0 | 90-0-0 |
| పెసలు | 46-6-0 | 49-9-0 |
| శనగలు | 41-8-0 | 42-0-0 |
| ఉలవలు | 33-0-0 | 35-0-0 |
| బెల్లము | 60-0-0 | 68-0-0 |
| మిర్చి | 290-0-0 | 313-0-0 |
| చింతపండు | 145-0-0 | 167-0-0 |
| ఉల్లిగడ్డ | 22-9-0 | 25-0-0 |
| గోధుమలు | 85-0-0 | 90-0-0 |
| ఎర్ర గోధుమలు | 71-0-0 | 72-0-0 |
| మక్కగోధుమలు | 74-0-0 | 75-0-0 |
| కుసుమలు | 48-0-0 | 52-0-0 |
| నువ్వులు | 95-0-0 | 100-0-0 |
| ఇలాతిపలుకు చి॥ | 60-0-0 | 63-0-0 |
| ఇలాతిపలుకు పె॥ | 95-0-0 | 96-0-0 |
| అమిదాలు | 61-0-0 | 62-0-0 |
| ఫత్తిగంజలు | 36-0-0 | 42-0-0 |
| నూనె | 17-8-0 | — |
| కందిపప్పు పె॥ | 88-0-0 | 91-0-0 |
| కందిపప్పు చి॥ | 78-0-0 | 80-0-0 |
| మినప పప్పు | 71-0-0 | 74-0-0 |
| పెసర పప్పు | 60-0-0 | 75-0-0 |
| శనగ పప్పు | 46-0-0 | 48-0-0 |
| సిరిశనగ పప్పు | 57-0-0 | 76-8-0 |
| లంకపప్పు | 54-0-0 | 60-0-0 |
| ధనియాలు | 135-0-0 | 153-12-0 |


# జనత

వారం 9-9-1959


## ముఖ్యమైన వార్తలు

## యు. పి. ఎస్. సి. సిఫార్సులు

### ప్రభుత్వ తీర్మానానికి లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8

వివియన్ బోస్ విశారణ సంఘం నివేదిక, దానిపై యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సలహాలకు సంబంధించిన ప్రభుత్వ తీర్మానాన్ని లోక్‌సభ నేడు ఆమోదించినది.

ఇద్దరు సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనలేదు. తీర్మానానికి అనుకూలంగా 121 ఓట్లు, ప్రతికూలంగా 47 ఓట్లు వచ్చాయి

ఆర్థిక శాఖ మాజీ కార్యదర్శి శ్రీ పొన్. ఎమ్. పటేల్‌పై ఆరోపణలను ఉపసంహరించటానికి, జీవిత మూ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు శ్రీ టి. టి. కృష్ణమాచారి పై ఆరోపణలను ఉపసంహరించటానికి సిఫార్సులు చేసినట్టు తెలుస్తున్నది.

## పశ్చిమ బెంగాల్ పరిస్థితి

### ముఖ్యమంత్రితో ప్రతిపక్ష పార్లమెంటు సభ్యుల చర్చలు

కలకత్తా, సెప్టెంబర్ 8

ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులు శ్రీ భూపేష్ గుప్త, త్రిదీప్ చౌధరి, అరవింద ఘోషాల్ నేడు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్‌ని కలుసుకొని క్రిందటి వారంలో జరిగిన అల్లర్ల అనంతరం రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితి తినిగూర్చి చర్చలు జరిపారు.

సభ్యులుకొన్ని సూచనలు చేశారనీ, ప్రభుత్వం వాటిని పరిశీలిస్తుందని శ్రీ బి. సి. రాయ్ తర్వాత పత్రికా విలేఖరులతో అన్నారు.

జమ్ము, సెప్టెంబర్ 7

లడఖ్ ప్రాంతం పరిపాలనా బాధ్యతను కేంద్రం హస్తగతం చేసుకోవాలని ప్రజా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ప్రేమ నాథ్ డిగ్రా నేడు విజ్ఞప్తి చేశారు.

## ఆకాశవాణి

గురువారం, సెప్టెంబర్ 10, 1959

### హైదరాబాద్ [ఎ]

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ (స్టూ. 8.) 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తి రంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 వల్లూరి విఠల్ రావు: వేణువు (విజయవాడ నుండి కేంద్రం) 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హిందుస్థానీ సంగీత పాఠం 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, సినీగీతి (గ్రా. 8.) 1-00 స్త్రీల కార్యక్రమము (ఉర్దూ) 1-30 జనత్ బేగమ్: ఘజల్ 1-50 తెలుగులో వార్తలు 2-00 ప్రత్యేక కార్యక్రమము, సుసర్ల దక్షిణామూర్తి శాస్త్రి జీవిత విశేషములు: ప్రసంగము 2-10 ఉర్దూలో వార్తలు 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వార్తల సూచన, ప్రసార సమాప్తి. 3-45 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడ నుండి కేంద్రం) 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 మరాఠీలో కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 స్వీయ కవిత (ఉర్దూ) 6-30 భరతముని నాట్య శాస్త్రము, ప్రసంగము: పి. ఎస్. ఆర్. అప్పారావు 7-45 శాస్త్రీయ సంగీతం, పల్లవి 8-30 రేడియో వార్తావాహిని 8-40 విరామ సంగీతం (గ్రా. 8) 8-45 ఆంధ్రప్రదేశ్ చిత్రపరిశ్రమలు, ప్రసంగం: ఆర్. వి. రావు 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు 10-30 వార్తల సూచన, ప్రసార సమాప్తి.

42.02 మీటర్లు (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె

(మిగతా 4వ పేజీలో)


జె. పి. గుప్త అండ్ కో

వారు తమ మిత్రులను, పోషకులను

పారా కుట్టు మిషన్లు
ఛాంపియన్ ఫౌంటెన్ పెన్లు } షోరూము

ప్రారంభోత్సవానికి

హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తున్నారు

బడిచౌడి వద్ద, సుల్తాన్‌బజార్, హైదరాబాద్‌లో

నేడు, 1959 సెప్టెంబర్ 9 స

( ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య )

హెడ్ ఆఫీసు: కేసరీ బిల్డింగ్, నిజాంపేలస్ రోడ్, హైదరాబాద్-1.

షోరూము: బడిచౌడి వద్ద, సుల్తాన్‌బజార్, హైదరాబాద్.

(Khan & Sons)



పిల్లలకు శుభవార్త!

సన్‌లైట్ రంగులు వేసే పోటీ

రు. 25,000 విలువైన వందలకొలదీ గొప్ప బహుమతులు

రెండు మొదటి బహుమతులు: రు. 4000/- రొకము లేదా అంతర్జాతీయ ముతో భారత దేశంలోపలా విహారము!

నాలుగు రెండవ బహుమతులు: హెచ్.ఎమ్.వి. రేడియోగ్రామ్!

ఆరు మూడవ బహుమతులు: మర్చి ఆల్ వేవ్ రేడియో యున్ను దానిలోపాటు ఒకహిండ్ అంబాసెడర్ సైకిల్!

2000 ప్రోత్సాహక బహుమతులు: పెయింటింగ్ సెట్ లేదా ఒక బాన్సు!



ఇప్పుడు, ప్రతి సన్‌లైట్ పై రేపర్ మీ పిల్లలకు ఫైన్‌లైట్ రంగులు వేసే పోటీలో పాల్గొనే అర్హతను ధరించియుయున్నది. వారు చేయవలసిందల్లా ఇంకే, ఈ సొగసైన చిత్రమునకు రంగులు వేయటమే—బాలలే కలర్లు, రంగు పెన్సిల్, రంగుల రాళ్ళు కలిపేసారే. వారికిష్టమైన ఏ రంగులోనైనా సరే, ఈ చిత్రపటన ఒక ప్రవేశపత్రముగా ఉపయోగించండి. జాగ్రత్తగా రంగు ప్రవేశ-చిత్రములను సన్‌లైట్ అమ్మే మీ దుకాణదారువద్ద ఉచితంగా తీసుకోండి.

ఈ పోటీ వయస్సు పరిగా రెండు గ్రూపులు ప్రవేశము నిమిత్తం నిర్మమించబడినవి: (1) పది ఏళ్లలోపు వయస్సువారు మరియు (2) 10. 15. ఏళ్ల మధ్య వయస్సువారు. రెండు గ్రూపులందలి చిత్రములనూ వేర్వేరుగా పరిశీలించబడి నిర్ణయించబడును. ఒక్క వయస్సు గ్రూపుయందు మొదట, రెండవ, మూడవ, బహుమతులను మరియు ప్రోత్సాహకబహుమతులను గెలుపొందినవారికి ఇర్వు బహుమతులకు మరియు గ్రూపుయందలి చిత్రములనూ వేర్వేరుగా పరిశీలించబడి నిర్ణయించబడును. ఒక్క వయస్సు గ్రూపుయందు మొదట, రెండవ, మూడవ, బహుమతులను మరియు ప్రోత్సాహకబహుమతులను గెలుపొందినవారికి ఇర్వు బహుమతులకు మరియు గ్రూపుయందలి గెలుపుదారులకు కూడా అర్హులగుదురు.

పేరు (మిస్/మాస్టర్).....

జన్మ తేదీ.....

చిరునామా.....

పిల్లలారా! ఈ నియమనలను జాగ్రత్తగా గమనించండి:
(1) మీ పేరు, జన్మతేదీ, పూర్తి చిరునామా స్పష్టంగా అచ్చు అక్షరములలో బొమ్మ యందు వ్రాయండి. (2) మీ కిష్టమైనన్ని చిత్రములను నింపండి. ప్రతి చిత్రమునకూ ఒక సన్‌లైట్ వజ్రమైనా రేపర్ పంపి అవసరమవుతుంది. (3) ఏ చిత్రములైనా మర్మాలో పోయినా, అపాయంపడినప్పుడు లేదా పోయినవారికి కంపెనివారికి బాధ్యత సహాయపడదు. (4) చిత్రములన్నియు సన్‌లైట్, పోస్టు బాక్సు నం. 10050, బొంబాయి.1, ఈ దినమునాకు 1959 నవంబర్ 16వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోగా చేరునట్లు పంపబడవలెను. (5) చిత్రములు స్వప్రతిభా చిత్రకారులు మరియు చిత్రకార-శిక్షకులచేత పరిశీలించబడి, నిర్ణయించబడును: వారి నిర్ణయమే శాసనమైనదిగా, అర్హమైనదిగా, దీనిని గురించి ఉత్తరప్రత్యుత్తరములు అడిపలవు (6) రెండవ వయస్సు గ్రూపులందలి మొదట, రెండవ మూడవ, బహుమతులను గెలుపొందినవారి పేర్లు సన్‌లైట్ రంగులు వేసే పోటీ ప్రకటించబడినప్పటి నుండి తొలి పక్షరోజు లోపుగా తెలుపబడును. 1959 డిసెంబర్ 31వ తేదీన ప్రకటించబడును. తరువాత గెలుపుదారుల పోస్టు ద్వారా తెలపబడును. (7) హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్, లేక వారి ఆధీనములోగల సంస్థలవద్ద పనిచేయుచున్నట్టి ఉద్యోగుల పిల్లలు కన్న తరువాత వారసులైన పిల్లలందరూ ఈ పోటీలో పాల్గొనవచ్చును.

కొద్ది సన్‌లైట్ బాలా బట్టలను ఉతుకును!

ముగింపుతేదీ: నవంబర్ 16, 1959.

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి ఉత్పత్తి.

SUNLIGHT SOAP

9/9-X78 TL

## ఆకాశవాణి

(1వ పేజీ తరువాయి)

8-45 ప్రసార సమాప్తి.

[illegible] (9700కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 ఎమ్. రామకృష్ణ అయ్యర్ 1-30 హైదరాబాద్ ఎ వలె 2-10 శాస్త్రీయ సంగీత (గ్రా. 8.) 2-20 ఎస్. రామకృష్ణ [illegible] 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. 3-45 హైదరాబాద్ ఎ వలె 4-15 ప్రసారసమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, ఫిల్మ్ గీతం (గ్రా.8.) 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 9-15ఎస్. శ్రీరామశర్మ: లలితసంగీత 9-30 అఖిల భారత రూపక కార్యక్రమము, భూదాన్, (విజయవాడ నుండి రిలే) 10-00 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, ప్రసార విశేషాలు, వాద్య సంగీతము 6-40 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 వల్లూరి విఠల్ రావు: వేణువు 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 టి. ఎమ్. [illegible] (స్టూ. 8.) 1-30 ఆనందమేళా 1-50 తెలుగులో వార్తలు 2-00 ప్రసార సమాప్తి. 3-30 గ్రామీణులకొరకు పాటలు 3-45 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, ఫిల్మ్ గీతం (గ్రా. 8.) 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 భరతముని నాట్యశాస్త్రము: ప్రసంగము (హైదరాబాద్ నుండి రిలే) 7-45 రాగం, తానం, పల్లవి: ఈమని శంకరశాస్త్రి: వీణ 8-30 రేడియో వార్తావాహిని (ఢిల్లీ నుండి రిలే) 8-40 సుగమ్ సంగీత్ (గ్రా. 8.) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఫిల్మ్ సంగీతం (గ్రా. 8.) 9-30 అఖిల భారత రూపక కార్యక్రమము సమాప్తి.

## రాజధాని వార్తలు

అక్టోబర్ మెట్ బస్తీ కాంగ్రెస్ కమిటీ ఆగస్టు 31వ తేదీన జరిగిన ఎన్నికలలో శ్రీ జి. చిత్తారయ్య అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

* * *

[illegible] ప్రసరణలో అసిస్టెంట్ అగ్రికల్చరిస్టుగా పనిచేస్తున్న శ్రీ కృష్ణ నారాయణ [illegible]. యస్.సి. (అగ్రి) ఉన్నత విద్యాభ్యాసముకై 9వ తేదీ మధ్యాహ్నం బయలుదేరి అమెరికా వెళ్తున్నారు. వారితో పాటు వారి సతీమణి శ్రీమతి [illegible] దేవిగారు గూడా "వ్యాపార సంస్థ నిర్వహణ"లో ఉన్నత విద్యాభ్యాసముకై అమెరికా వెళ్తున్నారు. వీరికి ఫోర్డు ఫౌండేషన్ వారి ఉపకార వేతనం లభించినదట.

* * *

నిజామ్ కాలేజి విద్యార్థి సంఘం అధ్యక్షుడుగా శ్రీ రామనాథ శర్మ ఎన్నికైనారు. ఉపాధ్యక్షుడుగా శ్రీ రామ్‌కిషన్, కార్యదర్శిగా శ్రీ జి. [illegible], పట్వారి ఎన్నికైనారు.

* * *

16 సంవత్సరాలలోపు బాలురకోసం వచ్చే అక్టోబర్ 1వ తేదీ నుంచి [illegible] ఫుట్‌బాల్ కోచింగ్ స్కూల్‌లో అదనపు శిక్షణ తరగతులు ప్రారంభం కాగలవని పాఠశాల కార్యదర్శి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ ప్రకటన చేశారు.

## చలకుర్తి మండల కాంగ్రెస్ ఎన్నికలు

చలకుర్తి, సెప్టెంబర్ 8

చలకుర్తి మండల కాంగ్రెస్ నియోజకవర్గ సభ్యుల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినవి. ఎన్నికైన సభ్యుల పేర్లు: శ్రీయుతులు మంచుకొండ రాములు, మిట్టపల్లి మల్లయ్య, చలకుర్తి; శ్రీ బి. వెంకటరెడ్డి, తుంగపర్తి; శ్రీ అవుల సీతయ్య, పేరూరు; శ్రీ తేరి కొండా రెడ్డి, అల్వాల; శ్రీ వెంపటిచినరామయ్య, తిరుమలగిరి; శ్రీ బోయ కోటిరెడ్డి, నెల్లకల్లు.

10-00 వల్లూరి విఠల్ రావు: వేణువు 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

# నగరం చేసే సూచన — ధ్వని-ప్రతిధ్వని

జ్జో పెళ్లయితే, కుక్కలకు హాడా ఎగుడి అని సామెత. అవి ఇంకా రావు ఇమే. పెళ్ళి అయితేనే వాటి "చావిడి. ఎప్పుడో పెళ్ళి అవబో పనిచేసే దని కబురు అందీఅందటం సంభావన కోసం పరుగెత్త స్థితులలో గోచీలు ఊడగొట్టుకొనే మాయ్యలు చాలా మంది ఉన్నారు. ఆయన స్వభాషా బొంబాయి రాష్ట్రాన్ని ముందుంచే విషయమై మళ్ళీ ఆలోచిం (జ్యాయి కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం గణేశ్ లుంబిందనగానే, రాజకీయ బంగారులు కొందరు వేస్తున్న ఉరకలు, నందుకున్న తాపత్రయం చెప్పనలవి నట్టు హాకు అనేక విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలిసినది. సూరజ్ ఖాన్ గణేశ్ లాల్ ఈ విధంగా ప్రవర్తించటం అత్యాచారం.

"ఈ సంఘటన జరిగి 3 వారాలు అయినప్పటికీ నరసింహాచారి జాడ కనుగొనటానికి ఆయన స్నేహితులు, బంధువులు చేసిన ప్రయత్నాలు ఏమీఫలించలేదు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి పోయినందువల్ల నరసింహాచారి భార్య, నలుగురు పిల్లలు జాలిపుట్టించే స్థితిలో ఉండటమే కాక ఈ సంఘటనవల్ల చార్ కమాన్‌లోని ఆయన మిత్రవర్గంలో తీవ్రసంచలనం బయల్దేరినది. అందుచేత ఈ విషయాన్ని తీవ్రమైనదిగా భావించి పోలీసు అధికారులు మాయమైనవ్యక్తి జాడ కనిపెట్టడానికి ప్రయత్నించాలని కోరుతున్నాను."

## రామప్ప చెరువు నీటి మట్టం తగ్గుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 8

రామప్ప చెరువు నీటిమట్టం సెప్టెంబర్ 6వ తేదీ నుంచి తగ్గటం ప్రారంభించిందని రాష్ట్ర మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు గారు నేడు ఇక్కడ అన్నారు. చెరువు భద్రంగా ఉన్నదనీ, గండ్లు పడే ప్రమాదం ఏ మాత్రం లేదనీ ఆయన అన్నారు.

నీటిని ఎక్కువగా బైటికి పంపటానికిగాను తూమును వెడల్పు చేసే పని చురుకుగా సాగుతున్నది.

## గోదావరి వరదలు తగ్గుముఖం

కొత్తగూడెం, సెప్టెంబర్ 8

గోదావరి వరద తగ్గుముఖం పట్టినట్లు ఇక్కడ అధికారవర్గాలకు అందిన సమాచారంబట్టి తెలుస్తున్నది. సముద్రమట్టానికి వరద నీటిమట్టం 152 అడుగుల యెత్తువున్నదట.

రాజమండ్రి రైల్వేబ్రిడ్జి వద్ద గత ఇరువది నాల్గు గంటలలోను గోదావరి నీటిమట్టం 21 అంగుళాలు తగ్గింది. ఈ రోజు (సెప్టెంబర్ 8) మధ్యాహ్నం నీటిమట్టం 58.8 అడుగులు వుంది. ధవళేశ్వరం ఆనకట్టకు దిగువన నీటిమట్టం 18.4 అడుగులు. అధికార వర్గాలకందిన వార్తలనుబట్టి ధవళేశ్వరం, భద్రాచలం, కూనవరంల వద్దగూడా నీటిమట్టం తగ్గినట్లు తెలుస్తోంది. నిన్న సాయంత్రం వరకు ధవళేశ్వరం ఆనకట్టవద్ద 14.9 అడుగులువున్న నీటిమట్టం గత రాత్రి 7 గంటలనుంచి తగ్గటం ఆరంభించింది.

కంభంజిల్లా కలెక్టర్ శ్రీ హసీం అలీ, వరదలకు గురియైన 12 పల్లపు గ్రామాలలో, రెవెన్యూ అధికారులతో పర్యటించి, అన్నార్తులైన పేద ప్రజలకు ఎనిమిది జస్తాల బియ్యం పంచిపెట్టారు. వరదలవల్ల ప్రాణ నష్టమేమీ సంభవించలేదని తెలుస్తోంది.

ఇదిల్లావుండగా, ఇల్లెందు తాలూకాలోని బయ్యారం చెరువుకు గండిపడినట్లున్ను, కొత్తగూడెం—బూర్గుంపాడు మధ్య రోడ్డు చెబ్బతిని పోయిందనీ వార్తలు చేరినాయి. బూర్గుంపాడు, కొత్తగూడెం, ఇల్లెందుల మధ్య షహరాపాకర్యాలు తిరిగి సక్రమంగా జరుపడటానికి ఒక నెలైనా పడుతుందట.

## జహీరాబాద్ తాలూకా పంచాయతీ అధ్యక్షుల సమావేశం

జహీరాబాద్, సెప్టెంబర్ 8

జహీరాబాద్‌లో నిన్నటిదినం తాలూకా పంచాయతీ అధ్యక్షుల సమావేశం జరిగినది. శాసన సభ్యుడు శ్రీ జోగారెడ్డిగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వల్లూరి బసవరాజుగారు పంచాయతీ సమితుల చట్టంలోని ప్రధానాంశాలను, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో పంచాయతీ సంఘాలు ఇక మీదట నిర్వహించ వలసిన నూతన బాధ్యతలను గూర్చి సభికులకు వివరంగా తెలియజేశారు. జహీరాబాద్ తాలూకాలోని రెండు అభివృద్ధి బ్లాక్ ప్రాంతాలలో దాదాపు 75 పంచాయతీలు ఉన్నవి. కేవలం ఒక్క దాంట్లో తప్పించి మిగతా అన్ని సంఘాలకు కాంగ్రెస్ వారే ఎన్నికైనారు.

కావాలన్నది స్వార్థపరులైన రాజకీయవాదులు లేవదీసిన నినాదం తప్ప వేరొకటి కాదని భావించ వలసి ఉంటుంది.

విదర్భలో పుట్టిన హాడావుడి అటు ఉత్తరాన పంజాబ్‌కు కూడా ప్రాకింది. మాస్టర్ తారాసింగ్ కూడా సంభావనకు సిద్ధమయ్యాడు. ప్రత్యేక పంజాబ్ రాష్ట్రం కావాలని ఆయన చిన్నబాణం లాంటి ఒక ప్రకటన చేశాడు.

ప్రత్యేక వాదం చాలా గొప్ప వాదం అని నోబెల్ బహుమతి ఇచ్చే పెద్దలు నిర్ణయించే పక్షంలో, దాని కిచ్చే నోబెల్ బహుమతి శ్రీ ఎమ్. ఇంకా రెడ్డిగారికి చెందాలనటం నిర్వివాదాంశం. ఈ వాదం ఉద్భవించగా దనీ ఆయ అర్థాంతరంగా ఆరిపోవటానికి రేడియో ఆయనే కారకుడు. అటు లైనెన్సుస్పుడు, ఈ హాడావుడిలో శ్రీ సంబంధిత రెడ్డిగారు ఊరుకుంటారా? లనలో శవం. అయితే, తారాసింగ్ గాక, శ్రీ చెన్నారెడ్డిగారు మెహమాట పడుతున్నట్టు ఇస్తున్నది. లేకపోతే, విద్యా తిధి సభలో ఈ విషయం గురించి తిరుగుడుగా ప్రస్తావిస్తారా? ఇది అతి తెలివా? ఏది ఏమైనప్ప శ్రీ చెన్నారెడ్డిగారు విద్యా సభలో ఈ ప్రస్తక్తి తేవటమేమి, విద్యార్థులకు ఆయన చేసిన ఉద్బోధ ఆయన నిజంగా ఎంత తెలివి వతనాన్ని ప్రదర్శించారో చేసినవి. అనవలసిన మాటలు

## జాతీయ కార్మిక సంఘం పైచిన్న చూపు!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7

దారుల్ ఇస్లామ్ తిరుగుబాటు దారులను అధ్యక్షుడు క్షమించినట్లు గత ఆదివారంనాడు అన్టారా వార్తా సంస్థ ప్రకటించినది.

## "పునర్జన్మ" నాటక ప్రదర్శనం

హైదరాబాద్, సెప్టెంబర్ 6

కృష్ణా థియేటర్స్, హైదరాబాదు వారు ఈ నెల 4 వ తేదీన హైదరాబాదు వై. డబ్ల్యు. సి. ఏ. హాలులో శ్రీ బెల్లంకొండ రామదాసు రచించిన "పునర్జన్మ" నాటకం, అమరజీవి పొట్టి శ్రీరాములు హోమియో ఆసుపత్రి సహాయార్థం ప్రదర్శించారు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. ఉభయ నగరాలలోని ప్రముఖులు హాజరయ్యారు.

ప్రధాన న్యాయమూర్తిని, డాక్టరు మోటూరి సత్యనారాయణ, ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఆర్. వి. రామారావు ఆహ్వానించారు.

ప్రధాన న్యాయమూర్తి తమ అధ్యక్షోపన్యాసంలో నాటకం యొక్క ఇతివృత్తము. కృష్ణా థియేటర్స్‌వారి నటవర్గము యొక్క నటనా నైపుణ్యము, ప్రశంసించారు. ఆయన ఈ నాటకమును కధ్యక్షత వహించుటకు తన ప్రాధాన్యం నిచ్చినందుకు కృతజ్ఞత తెల్పుతూ ఈ నాటకము వలన కష్టే ఆధ్యాయము ఒక వైద్యశాలకు వినియోగింపబడుట తలగూడా సంతోషిస్తున్నానని ఆయన అన్నారు. వైద్య సౌకర్యములు ఎంతో అభివృద్ధి పొందినప్పటికీ ఇంకా ఎక్కువగా వైద్యశాలలను నిర్మించవలసిన ఆవశ్యకత కలదని చెప్పుటం అతిశయోక్తి కాదన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు చిరస్మరణీయ మైనదైనట్లే ఆయన పేర స్థాపించబడిన ఈ హోమియో వైద్యశాల గూడా దినదినాభివృద్ధి గాంచుచూ చిరస్థాయిగా ఉండగలదని ఆశించుచున్నానని అన్నారు.

కృష్ణా థియేటర్స్, ఆనరరీ అసిస్టెంట్ శ్రీ కృష్ణరాజు, నటులకు, ప్రధాన న్యాయమూర్తికి పరిచయం చేస్తూ కృష్ణా థియేటర్సు వారి ఆశయాలను వివరించారు.

శ్రీయుతులు కృష్ణరాజు, శ్రీ వి. శర్మ, శ్రీ మూర్తి, కుమారి విజయలక్ష్మి మరియు బేబి మంజులు పైనాటకములో పాల్గొన్నారు.

శ్రీ కృష్ణరాజు పైకార్య క్రమ నిర్వహణ వహించారు.

శాసన సభ్యులు శ్రీ కొత్తూరి వెంకయ్య గుప్తగారి వందన సమర్పణతో కార్యక్రమము ముగిసినది.

లాహోర్, సెప్టెంబర్ 7

ముర్రీహిల్ స్టేషన్ వద్ద ఒక శిబిరకార్యాలయాన్ని స్థాపించాలని నిశ్చయించినట్లు ఇండియా హై కమిషనర్ శ్రీ రాజేశ్వర్ దయాల్ నేడు ఇక్కడ వెల్లడించారు.

Edited by K. S. Subrahmanyam, published by Smt. Sita Yudhvir, and printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukaramjahi Road, Hyderabad.

## [illegible]త్సవసరాలకు [illegible]నుము, ఉక్కు— [illegible]సారి కేంద్రం నుంచి తెప్పిస్తారట

హైదరాబాద్, సెప్టెంబర్ 8

యనవ శాఖలలోని ప్రభుత్వ నిర్మాణ పరమాలను (మతనలు, భవనాలు, కాలువలు, వ్యవసాయ అవసరాలు) తెలుపుమైన ఇనుము, ఉక్కు సప్లయి దరణ ప్రభుత్వం యికనుం సరాసరి అనుక్కలోని ఇనుము, ఉక్కు కంట్రోల్ రాష్ట్ర అధికారులు యిస్తారని ఇరిగేషన్ చేస్తూ శ్రీ జె. వి. నర్సింగరావుగారు మాట్లాడారు. ఇరిగేషన్ మంత్రి, వ్యవసాయ లేదటమంత్రి. ఉభయ శాఖల [illegible] కేంద్ర ప్రభుత్వం [illegible] ఉక్కు కంట్రోలర్ శ్రీ [illegible] సమావేశంలో కొంతయం నిన్న తీర్మానించారట. [illegible] ఇంజనీర్ శ్రీ వెంకట [illegible] కలకత్తా వెళ్ళి, శ్రీ [illegible] ప్రభుత్వమునకు ఇనుము, ప్రస్తుతం అవసరమో తెల్పుకుంటాయూ మంత్రిగారు చెప్పారు. ప్రభుత్వావత్యం సానుభూతితో ఆలోచిస్తామని స్వతంత్రం హామీ యిచ్చారట.

గాను

విద్యా

ఆయ

## [illegible] బకాయిలు [illegible]ంటనే చెల్లించాలని [illegible]ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 8

[illegible]కి, పార్టీ కమిటీలకు చెల్లించ [illegible]వలసిన, పదిశాల బకాయిలన్నింటినీ సెప్టెంబర్ 10 వ తేదీ [illegible]లోగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులయిన శ్రీ [illegible] ఆధ్వర్యంలో చెల్లించాలని ఆంధ్ర కాంగ్రెస్ కమిటీ నేడు ఒక పత్రికా ప్రకటనలో రాష్ట్ర శాసనసభ సభ్యులను, ఎగువ సభ, రాజ్యసభ, లోక్ సభ సభ్యులందర్నీ హెచ్చరించినది.

బకాయిలు చెల్లించని సభ్యులను పార్టీ ఎన్నికల్లో పాల్గొన నివ్వరాదని ఇటీవల ఎ. ఐ. సి. సి. జారీ చేసిన సర్క్యులర్‌ను పురస్కరించుకొని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేడు ఈ ప్రకటన జారీ చేసినది.

బకాయిలన్నీ సెప్టెంబర్ 10 వ తేదీ నాడు గాని, ఆలోగా గాని పూర్తిగా చెల్లించాలి. లేనిపక్షంలో అటువంటి వారిని జరుగనున్న పార్టీ ఎన్నికల్లో పాల్గొన నివ్వరాదని జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లందరికీ వారి పేర్లు పంపబడతాయి.

## లాసాలో ఐదుగురు భారతీయుల అరెస్టు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7

లాసాలోని చైనీస్ అధికారులు ఐదుగురు భారతీయ అధికారులను నిర్బంధించినట్లు ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్ సభలో ప్రకటించారు.

చైనా భారతీయులు లడఖ్ నుంచి వచ్చినదీ లేనిదీ తెలియ లేదు. అరెస్టులను గూర్చి లాసాలోని భారత రాయబార కార్యాలయం చైనా ప్రభుత్వానికి ఆక్షేపణ తెలియ జేసినది.

## [illegible] పురపాలక సంఘం ఎన్నికలు

(ప్రత్యేక విలేఖరి)

విజయనగరం, సెప్టెంబర్ 5

[illegible]నగరం పురపాలక సంఘమునకు జరుగనున్న ఎన్నికల కుదరభాస్తు [illegible]లు తీసుకొనే గడువు నిన్నటితో ముగిసినది. ప్రస్తుత పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ అప్పసాని అప్పన్న [illegible] కు, కొత్తగా పోటీచేస్తున్న శ్రీ [illegible]పాలంగారు పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు.

విజయనగరంలో మొత్తం 27 వార్డులున్నాయి. వీటినుండి 27 మంది జనరల్ స్థానంనుంచీ, నుగురు హరిజన స్థానాలనుంచీ, ఇద్దరు మహిళల స్థానానుంచీ మొత్తం 33 మంది అభ్యర్థులు నుకోబడవలసివుంది. పోలింగు [illegible] 28 న, ఓట్ల లెక్కింపు 29 న జరుగనుంది.

## లావోస్ పరిస్థితి

(1వ పేజీ తరువాయి)

మించి పోయారు గనక ఐక్యరాజ్య సమితి సహాయాన్ని అర్థించవలసి వస్తుందని ఆయన అన్నారు

ఇక్కడ ఉన్న సమయంలో శ్రీ సంపన్ సీటో ప్రధానకార్యదర్శి జనరల్ పోలె సరాసిన్‌తో సంభాషణలు జరిపారు. ఐక్యరాజ్య సమితి సహాయం అవసరమేయని పక్షంలో లేదా, తలనొప్పి పక్షంలో సీటో సహాయానికి కోరే విషయంపై ఈ చర్చలు జరిగాయి.

అయితే సహాయంకోసం సీటోను కోరటం ఇంతవరకు జరగలేదని ఆయన అన్నారు.

## నెహ్రూకు ఉత్తర వియత్‌నామ్ ప్రధాని లేఖ

హాంకాంగ్, సెప్టెంబర్ 8

లావోస్‌లోని అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాన్ని తిరిగి పనిచేసేటట్టు చేయటానికిగాను తన పలుకుబడిని వినియోగించ వలసినదిగా ఉత్తర వియత్‌నామ్ ప్రధాని ఫామ్‌వాన్ డాంగ్ ప్రధాని నెహ్రూకు ఒక లేఖ పంపినట్టు నేడు ఇక్కడ హానోయ్ రేడియో వార్తలను బట్టి తెలుస్తున్నది.

లావోస్ విషయంలో జెనీవా ఒప్పందాలను కచ్చితంగా అమలు పరిచేటట్టు చూడాలనీ, లావోస్‌తో సాటు ఇండోచైనా, ఆగ్నేయ ఆసియా ప్రాంతాలలో శాంతి నెలకొనేటట్టు కృషి చేయాలనీ కూడా ఉత్తర వియత్‌నామ్ ప్రధాని ఆ లేఖలో నెహ్రూకు విజ్ఞప్తి చేశారు.

## బ్రిటిష్ కమిషనర్ జనరల్ ప్రయాణం

లండన్, సెప్టెంబర్ 7

ఆగ్నేయ ఆసియాలోని బ్రిటిష్ కమిషనర్ జనరల్ శ్రీ రాబర్ట్ స్కాట్ అత్యవసరంగా లోవోస్ వెడుతున్నారు.

లావోస్ పరిస్థితిపై ఆయన తిరిగి వచ్చిన తర్వాత విదేశాంగమంత్రికి ఒక నివేదికను సమర్పిస్తారు.

శ్రీ స్కాట్ లేవు వియన్‌టైన్ జేరుకొంటారని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేసారు.

## లావోస్ ఈశాన్య రాష్ట్రంలో పోరాటం తగ్గుముఖం

వియన్‌టైన్, సెప్టెంబర్ 7

ఈశాన్య రాష్ట్రంలో పోరాటం తగ్గుముఖం పట్టిన మీదట, వియన్‌టైన్ విమానాశ్రయం నుంచి కొన్ని విమానాలు నడ్డంతో వైదొలగినవి.

ప్రభుత్వం ఐక్యరాజ్య సమితి సహాయాన్ని కోరటంవల్ల ఈశాన్య రాష్ట్రంలో పోరాటం తగ్గినట్టు తాత్కాలిక విదేశాంగ మంత్రి శ్రీ వాంపాసన్ తెలియజేసారు.

## శ్రీ దేవదోధ

(1వ పేజీ తరువాయి)

[illegible] ఇంచారు: ముదిపట్ల, కార్యకర్తలను [illegible] ప్రోత్సాహపరచటం ఆవశ్యకతనీ పరిపాలనం, అభివృద్ధి కార్యక్రమాన్ని, దానివల్ల [illegible] పరిణామాలను ప్రజలు [illegible] చేయటం. [illegible] అభివృద్ధి [illegible] ప్రజలతో [illegible] పెంచటం, ప్రభుత్వ వ్యవస్థలో క్రమశిక్షణను వృద్ధిపరచటమే అవసరాలని సంస్థల అభ్యర్థనను ఆయన అన్నారు.

శిక్షణలు [illegible] స్థానాలకు జిల్లా తరువాత [illegible] అభివృద్ధి కమిటీ పథకాలు ప్రదర్శన, [illegible] సంస్థలతో [illegible] ఫేదాన్ని, అవి [illegible] ఒక చేయడం ఎలాగో పూర్తి నేస్తున్నని స్పష్టంగా వివరించాలని కోరారు.

## శ్రీమతి అమృత్‌కౌర్ కెనడా పర్యటన

ఒట్టావా, సెప్టెంబర్ 8

కెనడా ప్రధాని జాన్ డీఫెన్‌బేకర్‌తో సంభాషణలనుగాను భారత రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి రాజకుమారి అమృత్‌కౌర్ నిన్న రాత్రి ఇక్కడికి వచ్చారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రత్యేక ప్రతినిధిగా మలేరియా నిర్మూలనకు తగిన ధన సహాయాన్ని సేకరించే నిమిత్తం ఆవిడ ఇక్కడికి వచ్చారు.

## మల్లేపల్లి మురికి నీటి కాల్వ

హైదరాబాద్, సెప్టెంబర్ 8

మల్లేపల్లి మురికినీటి కాల్వ పరిస్థితి మళ్లీ యథాతథ మైంది ఇటీవల మురికినీరు పెద్ద వర్షాలకు, మున్సిపాల్టీ వారు నిర్మించిన కట్టలు [illegible], తిరిగి మురికినీరు యింట్లలోకి వస్తున్నది. మున్సిపాలిటీ వారు యీ సారైనా కట్టలు బలంగా పోయించాలని శ్రీ వై. నరసిములు కోరుతున్నారు.

## పారిశ్రామిక వివాదం

హైదరాబాద్, సెప్టెంబర్ 7

నెల్లిమర్ల జనపనార మిల్లుల యజమానులకీ, పనివారికీ మధ్య ముగ్గురు పనివారు పనినుంచి తొలగింపబడిన విషయంలో ఏర్పడిన పారిశ్రామిక వివాదం, పరిష్కారం కొరకు గుంటూరు లోని కార్మిక న్యాయస్థానానికి నివేదింపబడినది.

## గయ రైలు ప్రమాదం

గయ, సెప్టెంబర్ 8

గయ - మొగల్‌సరాయ్ ప్యాసింజర్ రైలు ఇంజన్ ఒకట్ట గయ స్టేషన్ [illegible] సిగ్నల్ వద్ద గుద్దుకున్నదనీ ఫలితంగా ఐదుగురు ప్యాసింజర్లు గాయపడ్డారు. ఈ ప్రమాదం యీ ఉదయం గం 7-40 లకు జరిగింది. పైలట్ యింజను, ప్యాసింజర్ రైలుకు చెందిన 8 గూడ్సు వ్యాగన్లు పట్టాలుతప్పినాయి.

## కర్నూల్ మునిసిపల్ కౌన్సిల్

కర్నూల్, సెప్టెంబర్ 8

కర్నూల్ మునిసిపల్ కౌన్సిల్‌కు జరిగిన ఎన్నికలలో మాజీ చైర్మన్ శ్రీ మహబూబ్ అలీఖాన్ పోటీలేకుండా ఎన్నికైనారు.

శాసనసభ్యుడైన శ్రీ మహబూబ్ అలీఖాన్ మునిసిపల్ కౌన్సిల్‌లోని ఇతర సభ్యులతో సహా ప్రభుత్వ వైఖరి పట్ల నిరసనగా కౌన్సిల్ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చిన సంగతి పాఠకులకు విదితమే.

## సంక్షిప్త వార్తలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8

సెప్టెంబర్ 13 వ తేదీన 'బెంగాల్ సంఘటిత దినాన్ని' జరుపవలసిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మండలి నేడు పార్టీ శాఖలన్నిటినీ ఆదేశించినది.

* * *

భోపాల్, సెప్టెంబర్ 7

ఇక్కడ [illegible]లయ్యాక [illegible] ఒక బ్యాంకు [illegible] ఇద్దరు దొంగలు రివాల్వరు చూపించి ఒక [illegible] ట్రాన్సిస్టరువద్దనుం 8 వేల రూపాయలను దోచుకొన్నారు.

* * *

కలకత్తా, సెప్టెంబర్ 8

కలకత్తా పోర్టు కమిషన్‌కు చెందిన ఒక నౌక చిన్న హుగ్లీలో మునిగిపోయిన ఫలితంగా మొత్తం ఐదుగురు వ్యక్తులు మరణించారు.

* * *

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8

న్యాసాలాండ్ అల్లర్లి పట్ల తీవ్ర ఆందోళనను ప్రకటిస్తూ గత మార్చి నెలలో భారత ప్రభుత్వం బ్రిటన్‌కు ఒక లేఖ పంపినది.

## న్యూయార్క్ పత్తి

న్యూయార్క్, సెప్టెంబర్ 8

| | |
|---|---|
| నేటి ప్రారంభ ధర | 32.39 |
| నేటి ముగింపు ధర | 32.40 |

10 వ సంయుక్త వారం!
ప్రఖ్యాత్ వారి
గాంధారి గర్వభంగం
కమల్ మోహన్ జి.ఆర్. టాకీస్
హైదరాబాద్ నిజామాబాద్ హనుమకొండ
ఆటల సమయాలు : 6-00, 9-30
(Nima) — పూర్ణా రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!
ఆర్. ఎల్. సూరి సమర్పించు
బాజిగర్
[illegible], బైరాజ్, తివారి, పాలెన్, షమ్మి, సుందర్
అశోక్-హైదరాబాద్ మనోహర్-సికిందరాబాద్
ఆటల సమయాలు: 6-30, 9-30.
(Trupix) — జగత్ పిక్చర్స్ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!
రాజశ్రీ ప్రొడక్షన్స్ వారి
శభాష్ రాముడు

సాగర్ హైదరాబాద్ అలంకార్ సికిందరాబాద్
ఆటల సమయాలు: 2-15, 6-00, 9-30
మార్కండేయ-వరంగల్ రమేష్-నిజామాబాద్
(Nima) — రాజశ్రీ రిలీజ్ —

సులభంగాను, జాగ్రత్తగాను కుట్టడానికి
"ఉషా"
ను ఎన్నుకోండి
* ఫేమిలీ మోడల్ * టైలర్ మోడల్ * లింక్ మోడల్
సుళువైన వాయిదాల పద్ధతిపై కూడా లభించును
తయారు చేయువారు: ది బైజ్ ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా.
— డిస్ట్రిబ్యూటర్స్ —



నాథూలాల్ జీ
గన్‌ఫౌండ్రీ హైదరాబాద్ ఫోన్: 85118
నిజాంపాహి రోడ్, హైదరాబాద్
రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్ ఫోన్: 6415
మహాత్మాగాంధీ రోడ్, సికిందరాబాద్
(A. A.)

8 వ దిగ్విజయ సంయుక్త వారం!
రాజ్యం పిక్చర్స్‌వారి
కృష్ణ లీలలు
[illegible], రేలంగి, సుమతి, లక్ష్మీరాజ్యం, సంధ్య, సూర్యకాంతం, టిటా, బేబి ఉమ.
ఫ్యాబ్లెస్ హైదరాబాద్ రాజేశ్వర్ సికిందరాబాద్ రామా వరంగల్
(Trupix) — నవయుగ రిలీజ్ —

శుక్రవారం, 11-9-1959 న బ్రహ్మాండమైన విడుదల!
"ధొంగల్లో దొర" నిర్మాతలు సమర్పించే మరొక ఉత్తమ చిత్రం
చందమామ ఫిల్మ్స్ వారి
సిపాయి కూతురు
[illegible], సూర్యకాంతం, [illegible], నాగయ్య, బాలకృష్ణ, కొత్తపాలెం సత్యనారాయణ, పేకేటి, వంగర, [illegible] [illegible], గుర్రం.
దర్శకత్వం: చంగయ్య బి.ఏ. సంగీతం: టి. ఎస్. రాజు
దీపక్ మహల్ హైదరాబాద్ చిత్ర సికిందరాబాద్ లక్ష్మి వరంగల్
(Nima) — పూర్ణా రిలీజ్ —

Edited by K. S. Subrahmanyam, published by Smt. Sita Yudhvir, and printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukaramjahi Road, Hyderabad.